# టిక్కెట్ ఎవరికిచ్చినా సహకరించాల్సిందే..!

- సీల్డ్ కవర్‌లో స్థానిక అభ్యర్థులు..!!
- అభ్యర్థుల ఖరారులో కాంగ్రెస్ నూతన ఒరవడి
- పార్టీకి ద్రోహంచేస్తే తీవ్ర పరిణామాలు
- ఆశావహులకు అధిష్టానం హెచ్చరిక



16లో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 7 అక్టోబర్ 2025 16 పేజీలు


# స్థానిక ఎన్నికలు అయోమయం



- సుప్రీం కోర్టు దాకా లోకల్ పంచాయితీ
- స్థానిక ఎన్నికలు జరుగుతాయా? లేదా?
- ఖర్చుపై ఆశావహుల డైలమా
- అత్యధిక చోట్ల దసరా దావత్‌లకూ దూరమే
- కొన్నిచోట్ల కోర్టు తీర్పు తర్వాత ఇస్తామని హామీ





2లో

## షెడ్యూలు వచ్చినా కనిపించని 'లోకల్ జోష్'..

కోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడమే కారణం.. ఏం జరుగుతుందో తెలియక ఆచితూచి అడుగులు.. మరోవైపు సిద్ధమవుతున్న అభ్యర్థుల జాబితాలు.. ఏకగ్రీవం చేసుకునేందుకు కొన్నిచోట్ల యత్నాలు

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త : స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే చాలు.. గ్రామాల్లో ఆ జోషే వేరు! అప్పటి వరకూ ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుంది. ప్రజలు కూడా పార్టీల వారీగా గ్రూపులు కడతారు! ఖర్చు విషయంలో ఆశావహులు తగ్గేదే లేదన్నట్టు పెడుతుంటారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి ఎన్నికల తంతు పూర్తయ్యే వరకు అస్సలు వెనుకాడరు. కానీ, ఈసారి పరిస్థితులు ఇందుకు కొంత భిన్నంగా ఉన్నాయి. ఆశావహులు.. తమకే టికెట్ వస్తుందని అనుకుంటున్న వారు.. అభ్యర్థి తానేనని కొంతవరకూ ఖరారైన వారిలోనూ ఒక రకమైన డైలమా కనబడుతోంది. ఖర్చు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు.

# మేము ప్రజలకు బాకీ ఉన్నమాట వాస్తవమే ..!

2లో

హన్మకొండ టౌన్, ప్రభాతవార్త : విశ్వాసంతో మమ్మల్ని గెలిపించి, అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాం అని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. మిగులు రాష్ట్రాన్ని అప్పులు పాలు చెందింది మీరే కదా.. అంటూ బిఆర్ఎస్ పార్టీని విమర్శించారు.

ఎమ్మెల్యే నాయిని, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



# నిండా ముంచేసింది...

## పంట దిగుబడిపై దిగాలు

- దిగుబడిపై పత్తి రైతుల ఆందోళన
- ప్రారంభం కాని పత్తి కొనుగోళ్లు
- సీసీఐ నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లులు.. పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి లేదంటున్న రైతులు

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త : ఆరుగాలం కష్టించి పత్తి సాగు చేయగా ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. తీవ్ర వర్షాలు, వాతావరణంలో మార్పు, పత్తికి తెగుళ్ల సోకటం తదితర కారణాలు ప్రతి సంవత్సరం రైతులను వెంటాడుతున్నాయి. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. ఆశించిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతామని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలం సీజన్లో సకాలంలో వర్షాలు కురవక ఆలస్యంగా విత్తనాలు నాటారు.

2లో

## స్థానిక ఎన్నికలు
# అయోమయం

**సుప్రీం కోర్టు దాకా లోకల్ పంచాయితీ**
**స్థానిక ఎన్నికలు జరుగుతాయా? లేదా?**
**ఖర్చుపై ఆశావహుల డైలమా**
**అత్యధిక చోట్ల దసరా దావత్‌లకూ దూరమే**
**కొన్నిచోట్ల కోర్టు తీర్పు తర్వాత ఇస్తామని హామీ**
**కోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడమే కారణం**
**ఏం జరుగుతుందో తెలియక ఆచితూచి అడుగులు**
**షెడ్యూలు వచ్చినా కనిపించని 'లోకల్ జోష్'..**
**మరోవైపు.. సిద్ధమవుతున్న అభ్యర్థుల జాబితాలు..**
**ఏకగ్రీవం చేసుకునేందుకు కొన్నిచోట్ల యత్నాలు**

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త.

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే చాలు.. గ్రామాల్లో ఆ జోషే వేరు! అప్పటి వరకూ ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుంది. ప్రజలు కూడా పార్టీల వారీగా గ్రూపులు కడతారు! ఖర్చు విషయంలో ఆశావహులు తగ్గేదే లేదన్నట్టు పెడుతుంటారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి ఎన్నికల తంతు పూర్తయ్యే వరకు అస్సలు వెనుకాడరు. కానీ, ఈసారి పరిస్థితులు ఇందుకు కొంత భిన్నంగా ఉన్నాయి. ఆశావహులు.. తమకే టికెట్ వస్తుందని అనుకుంటున్నవారు.. అభ్యర్థి తానేనని కొంతవరకూ ఖరారైన వారిలోనూ ఒక రకమైన డైలమా కనబడుతోంది. ఖర్చు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. నిజానికి, షెడ్యూల్ విడుదలైన తర్వాత దసరా రావడంతో రాజకీయ దావత్‌లు ఎక్కువగా ఉంటాయని అంతా భావించారు. కానీ, ఈసారి కొన్నిచోట్ల దావత్‌లు గట్టిగా జరిగితే.. మరికొన్నిచోట్ల 'ఇంకా సమయం ఉందిగా' అనే మాటతో సరిపెట్టేశారు. ఇందుకు కారణం.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రిజర్వేషన్లు మారడం, సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడం.. రెండు, మూడ్రోజుల్లో వాటిపై విచారణలు ఉండడమే. విచారణల తర్వాత కోర్టులు ఏం తీర్పునిస్తాయో చూసి, ముందుకెళ్తే బాగుంటుందని నాయకులు భావిస్తున్నారు. ఈ కారణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో జోష్ కనబడడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, రిజర్వేషన్లు మారడంతో తమకే టికెట్ వస్తుందనుకున్న వారికి నిరాశ ఎదురైంది. వాళ్లు చప్పుడు చేయడం లేదు. రిజర్వేషన్ల మార్పుతో టికెట్ తమకే వస్తుందనుకుంటున్న వారు కూడా కోర్టు విచారణల నేపథ్యంలో అడుగు ముందుకు వేయడం లేదు. ఖర్చు పెట్టకపోతే ఓటర్లు ఎటువైపు వెళ్తారోననే ఆందోళన ఒకవైపు.. ఇప్పుడే ఖర్చు చేస్తే కోర్టుల్లో తీర్పు వచ్చాక పరిస్థితి ఏమిటోననే భయం మరోవైపు వెన్నాడుతున్నాయి. ఓటర్లు తమవైపు చూస్తున్నారని, కోర్టు తీర్పుల్లో ఏం జరుగుతుంది? ఖర్చు చేయాలా వద్దా!? అంటూ పార్టీ కార్యాలయాలకు ప్రశ్నలు ఎదురవుతున్నాయని ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడొకరు చెప్పారు. కొన్నిచోట్ల మాత్రం ఓటర్లు చేజారిపోకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ రాత్రి సమావేశాలు మొదలయ్యాయి. వీటిలో ఖర్చే ప్రధానంగా చర్చకు వస్తోందని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి చెందిన ఓ పార్టీ నాయకుడు చెప్పారు. ఉత్తర తెలంగాణలో కొన్నిచోట్ల ఖర్చులు మొదలుపెట్టగా, దక్షి ణ తెలంగాణలో మోస్తారుగానే ఉంది. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మధ్యస్థంగా ఉంది. మరి కొన్నిచోట్ల ఏకగ్రీవాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### పార్టీలవారీగా అభ్యర్థుల జాబితాలు

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార, విపక్షాలు అభ్యర్థుల జాబితాల రూపకల్పనలో నిమగ్నమయ్యాయి. ఆయా స్థానాలవారీగా 5 వరకు పేర్లను పంపాలని డీసీసీలకు పీసీసీ సూచించింది. బీఆర్ఎస్ కూడా క్షేత్రస్థాయిలో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తోంది. గతంలో పార్టీ కోసం పని చేసిన వారు, బలంగా ఉన్నవారి కోసం చూస్తోంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని బీజేపీ భావిస్తోంది. అవసరమైన కసరత్తును ప్రారంభించింది. ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత నెలకొన్నా.. వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదనే ఉద్దేశంతో జాబితాల్లో తమ పేరు ఉండేలా కొంతమంది ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలన్నీ ఆశావహులతో నిండిపోతున్నాయి. మరోవైపు పొత్తుల కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### ఆ జోష్ లేదు.. జెండాల ఆర్డర్లు లేవు

స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే ఆ ఉత్సాహం, జోష్ చెప్పలేని స్థాయిలో ఉండేదని, ఈసారి అది కనిపించడం లేదని ఖమ్మంలోని ఓ ప్రింటింగ్ ప్రెస్ యజమాని చెప్పారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచే కరపత్రాలు, ఫ్లెక్సీలు, జెండాలు, కండువాల కోసం నాయకులు వచ్చేవారని, ఆర్డర్లు రావడంతో తమకు ఊపిరి సలపనంత పని ఉండేదని, ఈసారి ఊహించిన స్థాయిలో ఆర్డర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# నిండా ముంచేసింది...

**పంట దిగుబడిపై దిగాలు**
**దిగుబడిపై పత్తి రైతుల ఆందోళన**
**ప్రారంభం కాని పత్తి కొనుగోళ్లు**
**సీసీఐ నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లులు**
**పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి లేదంటున్న రైతులు**

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి పత్తి సాగు చేయగా ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. తీవ్ర వర్షాలు, వాతావరణంలో మార్పు, పత్తికి తెగుళ్ల సోకటం తదితర కారణాలు ప్రతి సంవత్సరం రైతులను వెంటాడుతున్నాయి. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. ఆశించిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతామని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలం సీజన్లో సకాలంలో వర్షాలు కురవక ఆలస్యంగా విత్తనాలు నాటారు. ఆ తర్వాత అధిక వర్షాలు కురవడంతో నేలలోని అధిక తేమకు ఎర్రబారి పూత, కాంతి నేలరాలింది. పత్తి కాయలు నలుపు రంగులోకి మారుతుండడంతో పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెగుళ్ల కూడా పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేశాయి. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేయటంతో పెట్టుబడి కూడా పెరిగింది. ఎకరానికి 35వేల రూపాయల నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఎకరానికి ఏడు నుంచి 10 క్వింటాళ్లు పత్తి దిగుబడి వస్తుందని భావించారు. కానీ పరిస్థితుల నేపథ్యంలో మూడు నుంచి ఐదు క్వింటాళ్లు మాత్రమే పత్తి వచ్చేలా ఉందని ఆందోళన చెందుతున్నారు. మద్దతు ధర పత్తి క్వింటాకు రూ.8,110 ఉన్నప్పటికీ మిగలడం కష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గటమే కారణం అంటున్నారు. పత్తి పంట సాగుకు పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. పరిస్థితులన్నీ అనుకూలిస్తే ఆశించిన దిగుబడి వస్తే రైతులు లాభపడతారు. కానీ ప్రతి ఏటా ఏదో ఒక సమస్యతో దిగుబడి తగ్గి నష్టపోతూ వస్తున్నారు. ఈనెల ఒకటి నుంచి పత్తి కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటికీ పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంబన కొనసాగుతుంది. పత్తి కొనుగోళ్ల విషయంలో ఈ సంవత్సరము కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని సిసిఐ నిబంధనలు విధించింది. ఈ నిబంధనలను జన్నింగ్ మిల్లులు వ్యతిరేకిస్తున్నాయి. పత్తి కొనుగోలు చేసేందుకు గాను టెండర్లలో పాల్గొనడం లేదు. దీంతో ప్రతిష్టంబన నెలకొంది. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను నేటి వరకు ప్రారంభించలేదు. ఈ క్రమంలో పత్తి రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వము పత్తి మద్దతు ధర రూ.8,110 ప్రకటించగా మధ్య దళారీలు 6 నుంచి 7000 వరకు కొనుగోలు చేసుకుంటున్నారు. దీం తో పత్తి రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలంటే జిన్నింగ్ చేసేందుకు బిల్లులు ముందుకు రావాలి. ఇప్పటికీ రెండు సార్లు టెండర్లు పిలిచినా మిల్లర్లు టెండర్లలో పాల్గొనలేదు. రాష్ట్రంలో 354 జెన్నింగ్ మిల్లులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కానీ సీసీఐ నిబంధనలను జిన్నింగు మిల్లులు పాటించడం లేదని తెలుస్తుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు పత్తి కొనుగోళ్లు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేవారు. ఈసారి మాత్రం కొనుగోలు రైతులకే వదిలేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా మాత్రమే పత్తి అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు రైతులకు కల్పించారు. పత్తి రైతులు తమ సొంత జిల్లాలతో పాటు పక్క జిల్లాలలో కూడా పత్తి అమ్మవచ్చు. యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడే ఏ మిల్లులో విక్రయించాలో ముందుగానే నిర్ణయిస్తారు. నూతన ప్రక్రియను మిల్లులు వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. పత్తి జిన్నింగ్ చేసే మిల్లులను నాణ్యతను బట్టి ఎల్ 1, ఎల్ 2 గా సిసిఐ విభజించింది. ముందుగా ఎల్ 1 మిల్లులకు పత్తిని పంపుతారు. కోటా పూర్తి అయిన తర్వాత ఎల్ 2 మిల్లులకు పంపుతారు. ఈ విధానాన్ని కూడా మిల్లులు వ్యతిరేకిస్తున్నాయి. జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకిస్తుండడంతో యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టింది. చర్చలు సఫలం కాగానే ఈనెల రెండో వారం నుంచి పత్తి కొనుగోలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కొనుగోలు ఆలస్యం చేస్తే రైతులు దళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే పెట్టుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్న రైతులు కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించక పోతే మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# మేము ప్రజలకు బాకీ ఉన్నమాట వాస్తవమే : ఎమ్మెల్యే నాయిని




హన్మకొండ టౌన్, ప్రభాతవార్త : విశ్వాసంతో మమ్మల్ని గెలిపించి, అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాం అని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. మిగులు రాష్ట్రాన్ని అప్పులు పాలు చెందింది మీరే కదా.. అంటూ బిఆర్ఎస్ పార్టీని విమర్శించారు. మీ రాజకీయ లబ్ధికోసం ప్రజలను ఎన్నికల ముందు తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగాబిఆర్ఎస్ కా డోఖా కార్డ్ డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీ విడుదల చేశారు. పదేళ్ల పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక భారాన్ని మోపిన బి ఆర్ ఎస్ నేతలు బాకీ కార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కడియం కావ్యతో కలిసి పాల్గొన్నారు. పదేళ్ల గత బిఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను విస్మరించిన హామీలపై BRSకా డోఖా కార్డ్ పేరుతో కార్డులను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లలను పిలుపునిచ్చారు. ప్రజలిచ్చిన అధికారాన్ని పూర్తిగా స్వప్రయోజనాలకు వాడుకున్నారని, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, సంక్షేమ పథకాల అమలులో నిరక్ష ్యంల్ల చేశారని ఆరోపించారు. ప్రజలు ఇంకా మర్చిపోలేదు అని అన్నారు. దశాబ్దం పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీల ఇచ్చి, ఏవీ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసింది. కాంగ్రెస్ మాట మీద నమ్మకం ఉన్న పార్టీ. మేము ఇచ్చిన హామీలను దశల వారీగా, ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. బిఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఉన్న ఏకైక పని తప్పులను కప్పిపుచ్చుకోవడం, ప్రజల దృష్టి మళ్లించడం మాత్రమే. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దగా ప్రచారం చేసింది. వేలాది కుటుంబాలు నేడు షీట్ ఇళ్ళో, అద్దె ఇళ్ళో ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి ఫండ్‌లు విడుదల చేసింది. బి ఆర్ఎస్ "రైతు బంధు, రైతు బీమా" అని గొప్పగా చెప్పుకున్నా, వాస్తవానికి రైతులకు రుణాలు మాఫీ కాలేదు. పంట కొనుగోలు కేంద్రాల్లో బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచారు. ఎరువుల కొరత, విత్తనాల కొరత – రైతు దైనందిన కష్టాలు బిఆర్ఎస్ పాలనలో పెరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి బడ్జెట్‌లోనే రైతులకు పంటల బీమా పునరుద్ధరణ, సమయానుసారం ఎరువుల సరఫరా చర్యలు తీసుకుంది. మార్కెట్‌లో కనీస మద్దతు ధర (MSP) హామీగా ఇచ్చి అమలు చేయడం మొదలుపెట్టింది. బిఆర్ఎస్ 2018లో ఇచ్చిన హామీ: "ప్రతి నిరుద్యోగ యువకుడికి 3,016 భృతి." పదేళ్లపాటు అధికారంలో ఉన్నా, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పరీక్షల వాయిదాలు, పేపర్ లీక్‌లు, అవినీతి యువత భవిష్యత్తుతో చెలగాటమాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలను వేగవంతం చేసింది. టీఆర్ఎస్ పాలనలో పాఠశాలలు మూతపడ్డాయి, హాస్టళ్లు మూసివేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు కొత్తగా ఎక్కడా ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి మళ్లీ జీవం పోస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయడం మొదలుపెట్టింది. ప్రభుత్వ కళాశాలలకు ఫ్యాకల్టీ నియామకాలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌కు స్మార్ట్ సిటీ హామీ ఇచ్చినా, దాని అమలు వద్ద ఆగిపోయింది. మీరు చేస్తున్న బాకీ ప్రచారంలో మేము ప్రజలకు బాకీ ఉన్నమాట నిజమే అని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు బాకీ ఉండటంలో తప్పు లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి ఆర్ ఎస్ బాగోతాలను ప్రజలకు చేరువ అయ్యేలా బి ఆర్ ఎస్ కా దోఖాను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతుల పక్షాన ఉండేది ప్రజాప్రభుత్వం మాత్రమే..

### - మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ సీజన్లో ఐకెపి సెంటర్లు రెండు నిర్వహించాలని సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను కోరినట్లు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు.



ఈసందర్భంగా శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ జనగామలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతీ రైతుకు అండగా ఉంటున్నామన్నారు. కొన్ని సందర్భాల్లో ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్ ధరలు తక్కువ ఉన్నందున ప్రైవేట్ వ్యాపారస్తులు రైతులకు తక్కువ ధరలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దీనికి రైతులకు ఇబ్బందులు రాకుండా ప్రజాప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర పొందాలనే ఉద్దేశంతో త్వరలో రెండు ఐకేపీ సెంటర్లు నిర్వహించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీనికి గాను కలెక్టర్ స్పందించి మార్కెట్‌యార్డులో రెండుఐకేపీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్స్‌లోమ్, డీఆర్‌డీఓ పీడీ వసంత, ఏఎంసీ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి జీవన్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :
స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల గురించి మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక ఎన్నికల్లో ప్రతీగ్రామంలో నుండి బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటున్నారని తెలిపారు. అలాగే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. నరేంద్రమోడీ పేద ప్రజలకోసం తీసుకువచ్చిన పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. అలాగే ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పేర్లను నమోదు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంనుండి బిజెపి అభ్యర్థులు తప్పకుండా పోటీలో ఉంటారని గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలఉమారాణి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్, పిఎసిఎస్‌ఈ మాజీ వైస్ చైర్పర్సన్ సిద్దులు, మండల ప్రధాన కార్యదర్శులు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షులు చక్రపాణి, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, నగేష్, పరంధాములు, సందీప్, సురేష్, రమేష్, రాజశేఖర్, గ్రామాల బూత్‌అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పేరుతో కడియం మోసం..!

### - బినామీలు-అనుచరులకే కాంట్రాక్టు పనులు..!!

### - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

రఘునాథపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త :
అభివృద్ధి కోసమే పార్టీ మారానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజలను మోసం చేస్తున్నారని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆరోపించారు. సోమవారం రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఊరూరికి బీఆర్ఎస్ అభివృద్ధి, ఇంటింటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని చేపట్టారు. గబ్బెట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పైసాపెట్టి



ప్రాజెక్ట్ కట్టింది లేదు.. కానీ, అప్పులు మాత్రం భారీగా పెంచారన్నారు. అభివృద్ధికోసమే పార్టీ మారినట్లు గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి పనులేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. టాల్‌లీడర్ అని చెప్పుకునే కడియం ఏపార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయస్థితిలో ఉన్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల శ్రమపై గెలిచిన కడియంశ్రీహరి తన బిడ్డ టికెట్, రాజకీయ భవిష్యత్ కోసమే పార్టీ మారాడని విమర్శించారు. స్టేషన్‌ఘనపూర్ కొంతమంది అనుచరులు, తన



బినామీలకు మాత్రమే కాంట్రాక్ట్ పనులు అప్పగిస్తున్నాడన్నారు. తన కాంట్రాక్టర్ల కోసమే ఎమ్మెల్యే కడియం పని చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, వాటిని అమలు చేశాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కడియంకు సిగ్గు.. శరం ఉంటే తనఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని సవాల్ విసిరారు. మండలంలోని శివాజీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ శివరాత్రి కొమురయ్య తిరిగి గులాబీ గూటికి చేరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్, గూడ కిరణ్, రంజాన్, రాజయ్య, కొర్ర రాజేందర్ నాయక్, కుర్ర కమలాకర్, ఎర్ర బాలరాజు, దుబ్బాక హరీష్‌గౌడ్, బాల్నే పరశురాములు, కేతావత్ సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

- బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న మాజీసర్పంచ్..:

రఘునాథపల్లి మండలంలోని శివాజీనగర్ మాజీ సర్పంచ్ శివరాత్రి కొమురయ్య తిరిగి బీఆర్ఎస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సమక్షంలో ఆయన పార్టీలో చేరారు.

# నేరాలు-దారుణాలు

## రూ.24.44లక్షల పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

రఘునాథపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త :
నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ. 24.44లక్షల విలువగల పొగాకు ఉత్పత్తులను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వరంగల్లు బట్టల బజారుకు చెందిన జూలం సింగ్, పురోహిత్ జబ్బర్సింగ్ బోలేరో వాహనంలో తరలిస్తుండగా మండలంలోని టోల్ గేట్ వద్ద వరంగల్ టాస్క్‌ఫోర్స్ స్థానిక పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో గుర్తించిన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కేసముద్రం,అక్టోబర్ 6, ప్రభాతవార్త.....
కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పిక్లా తాండాలో చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం మండలం పీక్ల తండా కు చెందిన గూగులోత్ భాస్కర్( 40) కు ఇద్దరు కుమారులు అందులో ఒకరు ఎన్ఐటి లో బీటెక్ చదువుతున్నాడు, ఒకరు ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. అతనికి పీక్ల తండ శివారులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.గత కొన్ని రోజులుగా కుటుంబ అవసరాలకు,పిల్లల చదువులకు డబ్బులు సరిపోక గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ,అక్టోబర్ 5,.2025 రాత్రి 09.30 గంటలకు అందరూ భోజనం చేసి పడుకొనగా తెల్లవారి జామున 05.00 గంటలకు భాస్కర్ భార్య లేచి చూడగా వాళ్ళ ఇంటి ముందు ఉన్న కొట్టం లో ఆమె చీరతో ఉరి వేసుకుని ఉన్నాడు అని భాస్కర్ భార్య గూగులోత్ సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## ఘనంగా ఎమ్మెల్యే డా.మురళీనాయక్ జన్మధిన వేడుక

నెల్లికుదురు,అక్టోబర్ 25, ప్రభాతవార్త
మహబూబాద్ శాశనసభ్యులు డా.మురళీనాయక్ జన్మధిన వేడుకను మండల,జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ గ్రామశాఖల సభ్యులు బారీ స్థాయిలో హాజరుకాగ మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో ఘనంగా సోమవారం జన్మధిన కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.అనంతరం మండలంలోని గ్రామాల వారిగా విచ్చేసిన నాయకులు,కార్యకర్తలు జన్మధిన కేక్‌తో ఎమ్మె ల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రూపు పోటోలు తీసుకున్నారు.కాగ జన్మధిన కేక్‌ను వేదికపై మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు యాదవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీనాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,ఇట్టి దేవేందర్‌రెడ్డి,సుందర్‌నాయక్,వీరన్న నాయక్‌లతోపాటు పలువురు జన్మదిన కార్యక్రమానికి విచ్చేసి దిగువన ఆశీన్నులై ఉన్న ప్రతి ఒక్కరి సమక్షంలో కేక్‌ను కట్ చేసిన అనంతరం మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుసత్యపాల్‌రెడ్డి,పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,ఆకుతోట సతీష్,పట్నంశెట్టి నాగరాజు,మద్ది రాజేష్,పులి వెంకన్న, వెన్నం క్రాంతిలతోపాటు బారి సంఖ్యలో నాయకులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :
బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బచ్చన్నపేట మండలం ఇన్‌ఛార్జిలు పెద్దిరాజిరెడ్డి, గద్దల నర్సింగరావు, రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల ఇన్‌చార్జిలతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచుల దరఖాస్తుకోసం ఆశావాహులు అందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పార్టీ గెలుపువల్ల తీసుకోవాల్సిన అంశాలపట్ల అందరు కలిసి చర్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



కాటారం వార్త

# రెడ్డిగాండ్లను బిసీలలో అనర్హులుగా ప్రకటించాలి..!

**-కలెక్టర్‌కు, తహాశీల్దార్‌లకు వినతినందించిన అఖిల గాండ్ల తెలికులస్థులు, బిసీ కులాల నాయకులు**

భూపాలపల్లి/కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త





ప్రస్తుతం జరుగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలతో ఓ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 'రెడ్డి గాండ్ల' కులస్థులను పోటీకి బిసీలుగా అనర్హులుగా ప్రకటించాలని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు, బిసీ ఐక్యవేదిక కాటారం సబ్ డివిజన్ నాయకులు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, మహదేవపూర్ తహశీల్దార్ రామారావులకు వినతిపత్రాలను అందజేశారు. ఓ రెడ్డి ఉప కులానికి చెందిన 'రెడ్డిగాండ్ల' వారు మా బతుకు చిత్రంపై ఉక్కుపాదం మోపి సమాజంలో రెడ్డిగా గౌరవం పొందుతూ ఉద్యోగ, విద్య, ఉపాధి, రాజకీయ పర రిజర్వేషన్‌లలో బిసీలమని చెప్పుకుంటూ వారికున్న పలుకుబడితో రాజకీయ నాయకుల అండదండలతో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందుతూ మాతో పాటు మొత్తం బిసీ సమాజానికి తీరని అన్యాయం చేస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని చింతకాని కొన్ని దశాబ్దాలుగా నివాసం ఉంటున్నట్లు తెలిపారు. మాకు గాని రెడ్డిగాండ్ల కులస్థులకు గాని ఎలాంటి సంబంధాలు లేవని తెలియపరిచారు. రెడ్డిగాండ్ల వారు నిజమైన గాండ్ల కులస్థులు కారని తెలిపారు. ప్రభుత్వ గెజిట్(బిసి-బి-6)లో లేని రెడ్డిగాండ్ల వారు ఈమధ్య ఈడబ్ల్యూసీ ద్వారా కూడా ఉద్యోగాలు పొందారన్నారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి రెడ్డి కులానికి చెందిన వెబ్‌సైట్‌ని చూసినా దాని ఉపకులాల జాబితాలో 'రెడ్డిగాండ్ల' ఉంటుందని తెలిపారు. రాజకీయ లబ్దికోసం తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో అనేక పదవులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉత్తర్వులు 2.8.2010లో జిఓ నెం. 321/సి2 2027/7 జస్టిస్ దాల్వ సుబ్రహ్మణ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ మరియు ఎన్‌సిబిసి అడ్వైస్ నెం. ఏపి 60/2002 ప్రకారం రెడ్డిగాండ్ల వారు బిసీలు కాదని గతంలో ప్రభుత్వం, అన్ని శాఖల అధికారులు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అంతేగాకుండా వారికి బిసి కుల ధృవీకరణ పత్రాలు కూడా ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారి పలుకుబడితో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొంది బిసీలు కాని బిసీలుగా చెలామణి అవుతున్నారన్నారు. దాని ద్వారా బిసీలందరికీ తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అంతేగాకుండా రెడ్డికులానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను చూసినట్లయితే దాని ఉపకులాల జాబితాలో క్రమ సంఖ్య ఇరవైగా 'రెడ్డిగాండ్ల' అని ఉంటుందన్నారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి ప్రస్తుతం జరుగబోతున్న స్థానిక సంస్థలలో వారిని బిసీలుగా అనర్హులుగా ప్రకటించి, గతంలో వారు పొందిన తప్పుడు కుల ధృవీకరణ పత్రాలన్నింటిని రద్దు చేసి న్యాం చేయాలని కోరారు. వినతిని అందించిన వారిలో కాటారం డివిజన్ అఖిల గాండ్ల తెలికుల అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు, గౌరవ అధ్యక్షులు నిడిగొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జక్కం సురేష్, సర్వ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెన్నంపల్లి మహేష్, కార్యదర్శులు నిడిగొండ చెన్నకేశవ్, పిల్‌మరి సంపత్, కార్యవర్గ సభ్యులు నిడిగొండ రాజు, శ్రవణ్, కాటారం బిసీ ఐక్యవేదిక నాయకులు సముద్రాల తిరుపతి, తడకల జగదీష్, గడ్డం స్వామి, తన్నీరు రాఘవేంద్ర, అడప మల్లయ్య, గుజ్జేటి శ్రీనివాస్, కడార్ల రాజబాపు, దహగం సంతోష్, రెబ్బ ప్రతీప్, తిప్పరి రవి, చెన్నూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-108 జిల్లా మేనేజర్ వి.రాజు నాయక్**

**-మహదేవపూర్‌లో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ**

మహదేవపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేపూర్ మండలకేంద్రంలో 108 అంబులెన్స్‌ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ వి.రాజు నాయక్ తనిఖీ చేశారు. 108 అంబులెన్స్‌లో ఉన్నటువంటి మెడిసిన్స్, రికార్డ్స్‌ను పరిశీలించారు. చివరి మూడు నెలలు సిబ్బంది పనిచేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. 108కు ప్రజల నుండి ఫోన్ వస్తే తక్షణమే స్పందించే విధంగా సిబ్బంది ఉండాలని, మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నిషియన్ సురేష్, ఫైలెట్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి గాండ్ల కులస్థులు బీసీలు కాదు..!

**-స్థానిక ఎన్నికల్లో వారిని అనర్హులుగా ప్రకటించాలి**

**-తహసిల్దార్‌కు విన్నవించిన బీసీ సంఘం నాయకులు**

మహదేవపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామారావుకు బీసీ కుల సంఘాల నాయకులు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి గాండ్ల కులస్థులను బీసీలుగా పరిగణించకూడదని తహశీల్దార్ రామారావుకు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. బీసీల కుల ధ్రువీకరణ పత్రాలతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తే వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరారు. ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధి చెందినటువంటి రెడ్డి గాండ్ల కులస్థులను గత ప్రభుత్వం అందించిన ఉత్తర్వుల ప్రకారం 321/సి3/2003/3 జస్టిస్ దాల్వ సుబ్రహ్మణ్యం బీసీ సంఘం చైర్మన్ అడ్వైజ్ ఏపీ 60/2002 లను పరిశీలించి బీసీలుగా కొనసాగుతున్న రెడ్డి గాండ్ల కులస్థుల సీరియల్ నెంబర్ 6 గాండ్లను తొలగించి తప్పుడు ధృవపత్రాలతో బీసీ-బి గా చలామణి అవుతున్న వారి ధ్రువపత్రాలను రద్దు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ కుల సంఘాల నాయకులు తహసిల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు సముద్రాల తిరుపతి, బీసీ కుల సంఘాల నాయకులు గుజ్జేటి శ్రీనివాస్, కడార్ల రాజబాబు, గడ్డం స్వామి, తడకల జగదీష్, తన్నీరు రాఘవేంద్ర, అడుప మల్లయ్య, దాగం సంతోష్, రెబ్బ ప్రతిప్, తిప్పరి రవి, చెన్నూరి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




## మచ్చల జింక మాంసం పట్టివేత..!

**-వివరాలు వెల్లడించిన అటవీ అధికారులు**

మహాముత్తారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంగోత్ భద్రయ్య(65) అటవీ జంతువుల మాంసాన్ని తెచ్చుకొనగా అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వేటగాళ్ల నుంచి అటవీ మాంసాన్ని స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా అటవీ శాఖ రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..భద్రయ్య ఇంట్లో 1కిలో బరువున్న మచ్చల జింక మాంసాన్ని ఉడికించినట్లు అటవీ శాఖ సిబ్బంది పరిశీలించినట్లు తెలిపారు. ఈమేరకు విచారణ సందర్భంగా నిందితుడు భద్రయ్య తన మేకలు, దేశీయ కుక్కలతో పాటు అవటీ ప్రాంతానికి క్రమం తప్పకుండా వెళ్తాడని వెల్లడించారు. కాగా భద్రయ్య ఒక పొదలో కొంత మాంసాన్ని చూసినట్లు, అనంతరం అట్టి మాంసాన్ని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇట్టి విచారణలో భాగంగా నిందితుడు భద్రయ్య తన అపరాధభావాన్ని ఒప్పుకున్నట్లు ప్రకటించారు. దీంతో అటవీ నేరానికి భద్రయ్య పాల్పడ్డాడని, నిందితుడు ఆంగోత్ భద్రయ్యను జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భూపాలపల్లి కోర్టు ముందు అరెస్ట్ చేసి హాజరుపరిచినట్లు పెగడపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. తనిఖీల్లో అటవీ శాఖ సెక్షన్ అధికారి అస్సాం ఖాన్, బీట్ అధికారి అఖిల్ రెడ్డి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం డిఏఓగా మోతిసింగ్

**-సన్మానించిన రెవెన్యూ అధికారులు**

కాటారం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయ నూతన డిఏఓగా మోతిసింగ్ బాధ్యతలు చేపట్టారు. కాగా కాటారం సబ్ డివిజన్ తహశీల్దార్‌లు, నాయబ్ తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది డిఏఓ మోతిసింగ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో తహశీల్దార్‌లు ఏ.నాగరాజు, రామారావు, శ్రీనివాస్, అనిల్, రామ్మోహన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రజలందరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి**

**-కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**-తాడిచర్లలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్, పోలీంగ్ స్టేషన్‌ల తనిఖీ**

మల్హార్‌రావు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కాటారం డిఎస్పీ సూర్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి మల్హార్‌రావు మండలకేంద్రమైన తాడిచర్లలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కాటారం డిఎస్పీ సూర్యనారాయణ నేతృత్వంలో కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్, సివిల్, టీజీఎస్పీ సిబ్బందితో జడ్పీటీసీ, ఎంపిటీసీ, సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీసుల ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పోలీంగ్ స్టేషన్‌లను తకస్మీకంగా తనిఖీ చేసి పోలీసులకు స్థానిక ఎన్నికల నేపథ్యంలో పలు సూచనలను కాటారం డిఎస్పీ సూర్యనారాయణ చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలంతా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వాహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.



## రాజీవ్‌నగర్ కాలనీవాసీ తాళ్ల అజయ్‌కి డాక్టరేట్

చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖలో చెన్నారావుపేట(రాజీవ్ నగర్ కాలనీ) గ్రామానికి కి చెందిన తాళ్ల అజయ్‌కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మాజీ చరిత్ర విభాగాధిపతి,మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, సోషల్ సైన్స్ డీన్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ మ్యూజియం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ అయిన రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర (1956 2014) అనే అంశంపై పరిశోధన కొనసాగింది. పరిశోధన లో భాగంగా జాతీయ ఫెలోషిప్ ఐసిఎస్ఎస్ ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) కి ఎంపికై డాక్టోరల్ ఫెలో గా పరిశోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు. పేదకుటుంబానికి చెందిన తాళ్ల యాకయ్యకరుణశ్రీ దంపతుల కుమారుడైన అజయ్ డాక్టరేట్ పొందడం పట్ల తల్లిదండ్రులు, బంధు,మిత్రులు, గ్రామస్థులు పలువురు అభినందనలు తెలిపారు.

## అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త



అమరజీవీరుల త్యాగాలను ఆదర్శాలను పునికి పుచ్చుకొని వారి ఆశయ సాధన కోసం ఉద్యమించాలని ఐక్య ప్రజానాట్య మండలి (యుపిఎన్ఎం) రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు. సోమవారం పొనుగోటి చంద్రమోళి సంతాప సభ స్థానిక పాపయ్యపేట గ్రామంలో మండల కన్వీనర్ జన్ను రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కన్నం వెంకన్న మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న దోపిడిని వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం ఎర్ర జెండా పట్టుకొని శ్రమజీవులకు అండగా నిరంతరం పరితపిస్తూ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో ముందుకు సాగిన అమరవీరుడు కామ్రేడ్ పొనుగోటి చంద్రమోళి ధన్యజీవుడని అనేక నిర్బంధాలను కేసులను దెబ్బలను తట్టుకొని కుటుంబం కంటే పార్టీయే ఊపిరిగా సర్వం త్యాగం చేసిన గొప్ప యోధుడని అలాంటి అమరవీరుడి ఆశయ సాధన కోసం కార్యకర్త కృషి చేయాలని నీతిగా నిజాయితీగా వర్గ సామాజిక ఉద్యమాలను నిర్మించాలని తద్వారా పార్టీ నిర్మాణాన్ని విస్తరించేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని ఈ క్రమంలో వచ్చే ఒడుదుడుకులను తట్టుకొని నిలబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాజుల వెంకటయ్య, సొల్లేటి సీతారాములు, అల్లిసాబ్, ఎండి గోరెమియా, మొర్రి శీను, పెరమాండ్ల ఎల్ల గౌడ్, అబ్బదాసి అశోక్, బుడిగె నాగయ్యలతోపాటు అమరజీవి చంద్రమోళి కుమారుడు, కూతుర్లు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



గ్రామాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేసే విధంగా కష్టపడాలని ఎపీఎం రమేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి మహిళా సభ్యురాలు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రతి మహిళా పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. నెలలో సంపాదించిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చన్నారు. గ్రామాల్లో వీఓలు పుస్తక నిర్వాహణ తప్పకుండా రాయాలన్నారు. ప్రతి వారం సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సరిత, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి హిమరాణి, సీసీలు సుజాత, శోభ, శారద తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన పడవద్దు

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు ఆందోళన పడవద్దని మండల వ్యవసాయాధికారి మాధవి అన్నారు. మండలంలోని తిమ్మంపేట, దుగ్గొండి సొసైటీల్లో సోమవారం రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా కోసం రైతులు క్రమపద్దతిలో నిలబడి తీసుకోవాలన్నారు. దుగ్గొండి సొసైటికి 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు, తిమ్మంపేట సొసైటికి 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. ఏఈవోలు హనుమంతు, రాజేష్, విజయ్‌నాయక్, వైజయంతి, బిక్షపతి, పోలీసులు కుమారస్వామి, సిబ్బంది రాజబాబు, రాకేష్, రవి, స్పందన్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాకీ కార్డులతో నిరసన సోమవారం తెలిపారు. అనంతరం బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ హామీలను ప్రజలకు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తెలియపరచాలన్నారు. ప్రజలను తప్పుదోవపట్టించిన పాలకులపై అవగాహన పరచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామ గ్రామాన బాకీ కార్డులను పంచి పెట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు సింగతి రాజన్న, బండి జగన్నాథం, ముదురుకోల కృష్ణ, రమేష్, రాజు, మోహన్‌రావు, గుండెకారి రంగారావు, కమలాకర్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, బూంపెల్లి రజినీకర్‌రెడ్డి, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటిని సద్వినియోగపర్చుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



రైతులు పరస్పర సహాయ సహకార సంఘం (సొసైటి)ని సద్విని యోగ పరుచు కోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా పిఎసీఎస్ సొసైటీ బ్రాంచి–2ని సోమవారం తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు సంబంధించిన సదుపాయాలను అందుబాటులో ఉంచేందుకే బ్రాంచిని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. బ్రాంచికి సమీపంలో ఉన్న గ్రామాల రైతులు సొసైటీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. సొసైటి చైర్మన్ పొలుదాసరి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు,నాగరాజుపల్లి, మామిండ్ల వీరయ్యపల్లి గ్రామాల రైతులు, కిసాన్ సెల్ సభ్యులు తదితరులు అన్నారు.

## దేశ భక్తి, దేశ రక్షణ ఆర్ఎస్ఎస్ ధ్యేయం

### -ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

### -మండల కేంద్రంలో భారీ ర్యాలీ

నల్లబెల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త




దేశభక్తి, దేశ రక్షణ, పరోపకారం, సమాజసేవ, సమానత్వం, ప్రకృతిని కాపాడే ధ్యేయమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ప్రధాన వక్త తెలంగాణ ప్రాంత సహకార్యవహ గంట తిరుమల్‌జీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ తరగతులు, శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దసరా ఉత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడవరపు కమలాకర్‌రావు హాజరు కాగా, ప్రధాన వక్త తిరుమల్‌జీ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అంటే ఓ పార్టీకో ఓ మతానికో సంబందించినది



కాదని, దేశ భక్తి, దేశ రక్షణతో పాటు సమాజంలో జరిగే ప్రకృతి వైపరిత్యాలలో చేయూతనందించే గొప్ప శక్తే ఆర్ఎస్ఎస్ అని ఆయన గుర్తు చేశారు. ప్రతి వ్యక్తి తమ కుటుంబంతో పాటు దేశ రక్షణ, దేశాభివృద్ధి వైపు కుల మత వర్ణ బేదాల వైశమ్యాలను నిర్మూళించే వ్యక్తిగా తీర్చిదిద్ద బడిన వాడే ఆర్ఎస్ఎస్ కర్త అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన విధి విధానాలు చేయాల్సిన పనులు ఏకరూప దుస్తులు(గనవేశ) అనే కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని కదం సహిత పూర్ణ గనవేశ స్వయం సేవకుల పద సంచాలన్(రూట్‌మార్చ్) భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సహకార్య వహ ఉప్పునూతల శంకర్ జిల్లా ప్రచారం విష్ణు కుమార్, కండసంపర్క్ ప్రముఖ్ మార్త మార్కండేయ, దేవులపల్లి శ్రీనివాస్, బచ్చు కిరణ్‌కుమార్, గంగిశెట్టి శ్రీనివాస్, రామిని నాగరాజు, తడుక వినయ్, సుదగాని ప్రమోద్, మురికి మనోహర్‌రావు, తడుక అశోక్ తదితరులతో సుమారు 250మంది కర సేవకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో మెరిసిన అమర్త్య

### -మెడిసిన్ సీటు సాధించిన అమర్త్య

చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త




కడు పేదరికం ఆపై గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థిని ఏకంగా మెడిసిన్ సీటు సాధించి ఆదర్శంగా నిలిచిన సంఘటన చెన్నా రావుపేట మండల కేంద్రంలో నెలకొంది. గ్రామానికి చెందిన బొంత లలితరాజు దంపతుల కుమార్తె బొంత అమర్త్య ఇటీవల విడుదలైన నీట్2025 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో సీటు సాధించడం జరిగిందన్నారు. విద్యార్థిని పది వరకు చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో ఇంటర్ నర్సంపేటలోని త్రివేణి కళాశాలలో చదవటం జరిగిందన్నారు. ఒక ఏడాది కోచింగ్ తీసుకోవడం జరిగిందన్నారు. ఆపై ఇంటివద్దే స్వయం శిక్షణ తీసుకుందన్నారు. పట్టుదల ఏకాగ్రతతో మెడిసిన్‌లో సీటే లక్ష్యంగా కృషి చేసిందన్నారు. ఏకంగా మెడిసిన్‌లో సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు,బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**-తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది....**

కాగా తాను మెడిసిన్‌లో సీటు సాధించడం ఎంతో సంతోషమని ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కృషి ఎంతో ఉందన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు.

# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారురిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిరక్ష్యంల్ల జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించా లన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సి న విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వాలు రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని,వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికను గుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని,అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా,గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్య వేక్షించా లని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ. లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు, పాల్గొన్నారు.

# శ్రీ దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభించిన మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క

ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :







మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు..... ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో మనం అమ్మవారు దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారం భించామని నిర్మాణ పనులు పూర్తి చేసి ఆలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని సీతక్క అన్నారు... ములుగు నియోజకవర్గం వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రతి గ్రామంలో అన్ని విధాలుగా ప్రతి ఒక్క పని పూర్తి చేస్తున్నామని ప్రజా ప్రభుత్వం ద్వారా ములుగు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు హాట్కర్ స్వామి, సాదం సాంబయ్య, కరివేద రాజిరెడ్డి,మూల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూక్యా రాజునాయక్, దొంతి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భూక్యా అమృతమ్మ, అజ్మీర మోహన్, భూక్యా క్రిష్ణ,మాజీ వార్డు సభ్యులు,రాజబాబు,కందికొండ శ్రవణ్ కుమార్, యూత్ నాయకులు ఐత శ్రీను,రామాచారి, రంజిత్, కుమార స్వామి, సాదం జైపాల్,మోత్కురి కుమారస్వామి,నంద రవి,సుధాకర్, రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బాదం ప్రవీణ్

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్





**ములుగు, అక్టోబర్ 6, ప్రభాత వార్త :** ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం మరియు మహిపాల్ రెడ్డి దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# ములుగు వార్త

## ఇసుక తవ్వకాలపై జిల్లాస్థాయి నివేదిక కోరిన జిల్లా కలెక్టర్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ఆఫీసర్, టి.జి.యం.డి.సి, ఫారెస్ట్, రెవెన్యూ,చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వారి కార్యాలయాలను ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి.యస్ ఆదేశించడం జరిగినది. తదుపరి సంబందిత శాఖల అధికారులు తమ తమ శాఖల వారీగా నివేదిక సమర్పించగా వాటిని పూర్తి స్థాయి జిల్లా సమగ్ర నివేదికగా (దీలీళి) మార్చడం జరిగినది.ఈ నివేదిక జిల్లా వెబ్ సైట్ https://Mulugu. telangana. gov.in నందు ప్రజల సమాచార నిమిత్తమై పొందపరచడమైనది. ధీనిపై ప్రజలు వారి అమూల్య సలహాలు, సందేహాలు మరియు ఇతర అభ్యంతరాలు ఏమైనా ఉంటే తేదీ 06.10.2025 నుండి 27.10.2025 లోగా admgmulugu!! gmail.com నకు లేదా గనులు,భూగర్భ శాఖ వారి కార్యాలయము, సంక్షేమ భవనము, ములుగు జిల్లా పరిశీలనకు పంపవలసినదిగా జిల్లా కలెక్టర్ దివాకరా టి.యస్ కోరారు.

## జస్టిస్ గవాయిపై దాడిహేయమైన చర్య.

### తీవ్రంగా ఖండించిన మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి ఘటనను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు. ఇది క్షణికా వేశంలో జరిగిన దాడి కాదని, పథకం ప్రకారం కుట్ర పూరితంగా చేసిన దాడి అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సుప్రీంకోర్టు భారత రాజ్యాంగానికి కస్టోడియన్ అని, దాని ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే రాజ్యాంగంపై దాడి చేసినట్టే అని ఆమె పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రజా స్వామ్యానికి మూలస్తంభమని, దానిపై దాడి చేయడం భారత ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీతక్క డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం మన అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను ప్రసాదించిందని, ఆ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆమె పిలుపునిచ్చారు.

## ఎన్నికల శిక్షణ తరగతులు పరిశీలించిన ఆర్డీవో:

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 06 ప్రభాతవార్త:** ఎన్నికల సిబ్బందికి సోమవారం నిర్వహించిన శిక్షణ తరగతులను ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలోని రైతు వేదికగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక క్లస్టర్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు ఎన్నికల నిర్వహణపై థీరీ, ప్రాక్టికల్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్ఓ రాజారాం, ఎంపీడీవో రాములు నాయక్, ఎమ్మార్వో లావణ్య, ఎంఈఓ మహదేవ్ రెడ్డి, ఎంపీఓ పద్మావతి, సూపరిటెంట్ లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై బైఠాయించి పోడురైతుల నిరసన.

### పోడు రైతులు అటవీ అధికారుల మధ్య వాగ్వాదం





**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 6** మండలంలోని చినబోయిన పల్లి గ్రామంలోని పోడు రైతులు తమ భూములు తమకే కేటాయించాలంటూ సోమవారంజాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా పోడు రైతులకు అటవీశాఖ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చిన్నబోయినపల్లిలో జాతీయ రహదారి 163 పక్కనున్న సుమారు 150 ఎకరాల అటవీ భూములను గత మూడు దశాబ్దాల నుండి పోడు చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న 69 మంది రైతుల భూములను గతేడాది అటవీశాఖ అధికారులు పండ్ల తోటల పెంపకంతో జీవనోభృతి కల్పిస్తామని స్వాదినం చేసుకున్నారని,కొన్ని నెలలుగా పండ్ల మొక్కలు నాటుతూ 70 ఎకరాలలో పండ్ల మొక్కలను నాటారని,మిగిలిన 80 ఎకరాలలో సోమవారం అటవీశాఖ అధికారులుతుమ్మ మొక్కలు నాటు తుండదంతో విషయం తెలిసిరైతులంతా కలిసి అడ్డు కోవడంతో, ఉన్నతాది కారుల సూచనల మేరకు తుమ్మ మొక్కలు నాటడం జరుగుతుందని అటవీ అధికారులు తెలపడంతో, అటవీశాఖ అధికారులకు పోడు రైతులకు వాగ్వాదం చోటు చేసుకుని ఘర్షణ వాతావరణం నెలకొంది.అధికారులు వినకపోవడంతో బాదిత పోడు రైతులంతా జాతీయ రహదారి 163 పై బైటాయించి ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలి , మా భూములు మాకే కావాలి అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

# ఏటూర్‌నాగారం వార్త

# కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీటీసీగా పోటీ చేస్తా

### గంపల శివకుమార్.



**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం అక్టోబర్ 6:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే కొండాయి ఎంపీటీసీగా పోటీ చేయడానికి తానుసిద్ధంగా ఉన్నా నని ఏటూరు నాగారం కుచెందిన సీనియర్ పాత్రి కేయుడు గంపల శివ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను నిత్యం ప్రజాసేవకే అంకితం అవుతూ. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గత 15 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో రాణిస్తూ నిస్వార్థంగా సేవ చేస్తూ ఉన్నానని, ప్రత్యక్షంగా ప్రజాలకు సేవ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేయడం జరుగుతుందన్నారు. దళిత ప్రజా సంఘాలు. ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు యువత ఉద్యోగ సంఘాలు మేధావుల ఆహ్వానం మేరకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# తాడ్వాయి జెడ్పిటిసి బరిలో బొల్లు రమేష్ కుమార్ ముది రాజ్

### ములుగు జిల్లా తాడ్వాయి మండలం జెడ్పిటీసి బిసి లకు రావడం హర్షదాయకం,

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ కుమార్ ముది రాజ్ ఆశించడం, ఆపార్టీకి కలిసి వచ్చే అంశంగా ప్రజలు చర్చించు కొంటున్నారు



**మేడారం ప్రభాతవార్త క్టీ 06** ములుగు జిల్లా లో ముదిరాజ్ కులం బలమైనది ఆ సామాజిక వర్గం అదుగే ఏకైక సీటు కూడా తాడ్వాయినె అన్నారు రమేష్ కుమార్ ముదిరాజ్ కు తమ సామాజిక వర్గం తో పాటు ఆదివాసీ సామాజిక వర్గంలో బలమైన పట్టు ఉన్నది వనవాసి కళ్యాణ పరిషత్ వారు ఇప్పటికే మద్దతు ఇస్తామని బరిలో ఉండాలని సంప్రదింపులు చేసినట్లు తెలిసింది యాదవ మహాసభ లంబాడి న్యాయ వేదిక వారుకూడా మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించారుగత స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ నీయులు డాక్టర్ బండా ప్రకాశ్ ములుగు జిల్లాలో పర్యటించి యాదవ ముదిరాజ్ సామాజిక వర్గాలను ఏకం చేయడం వలన అప్పటి జిల్లా పరిషత్ ఎన్నికలు వన్ సైడ్ వార్ గా నిలిచాయన్నారు అనేది ప్రజలకు తెలిసిన సత్యం గ ఉందిఇప్పుడు కూడా గోవింద రావు పేట మల్లంపల్లి వాజేదు స్థానాన్ని యాదవులు ములుగు స్థానాన్ని రెండు కులాలవారి రంగంలోకి దిగి అవకాశాలు ఉన్నాయి సామాజిక వర్గం ఆశిస్తున్నారు అని తెలిసింది మళ్ళీ ఇప్పుడు డాక్టర్ బండా ప్రకాశ్ ఎన్నికల ప్రచారం లోకి దిగితే పార్టీలకు అతీతంగా వార్ వన్ సైడ్ గా మారే సూచన లున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారురమేష్ కుమార్ ముదిరాజ్ ప్రభావం ములుగు వేంకటా పూర్ గోవిందరావు పేట ఏటూరు నాగారం వాజేదు ములుగు మండలాల పై పూర్తి ప్రభావం ఉంటుందని చర్చలు జరుగుమన్నాయని తెలిసింది తాడ్వాయిలో జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు కాంగ్రెసులో ఎంతోకాలంగా పనిచేస్తూ వచ్చాన్నారు. మండల ప్రజలకు సుపరిచితుడిని అన్నారు. తానుకూడపోటీలో ఉంటు నిలబడు తాన్నారు కాంగ్రెసు అధిస్టానం తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.

# ఆకు సమ్మయ్య పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మైల జయరామ్ రెడ్డి.



**మంగపేట అక్టోబర్6, ప్రభాత వార్త.** పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న ఆదేశాల మేరకు, సోమవారం ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకు పవన్ తండ్రి ఆకు సమ్మయ్య గత కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ములుగు మండలం లోని పత్తిపల్లి గ్రామం లో వారి నివాస కేంద్రం లో ఆయన స్వర్గస్తుల అవ్వగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి అయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య,జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, నిమ్మల రాంబాబు, మేడిపల్లి సత్యం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుస్తున్న మండల పరిషత్ భవనం

### ఎంతో కాలంగాభవనం పైకప్పు శిథిలావస్థకు చేరెను,,వర్షంనీళ్లు చేరి ఈజ్ ఎస్ పను లకు ఆటంకం ఏర్పడె,, ఫెళ్లు,,సిబ్బంది తడుస్తుండె ఇదేమి చోద్యమో,,





**మేడారం ప్రభాతవార్త క్టీ 6** మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఓ ఆఫీసు ( మండలపరిషత్) వర్షాలకు ఉరుస్తుంది. భవనంపైకప్పు శిథిలావస్థకు చేరింది. ఎంతోకాలంగా భవనం ఈపరిస్థితిలో ఉంది, వర్షం నీల్లన్నీ గదుల్లోకి వస్తు న్నాయి, ఈ జి ఎస్ విభాగం వర్షంనీళ్లతో గదులన్ని తడుస్తున్నాయి. ఫైళ్లుకూడ తడుస్తున్నాయి ఎం పి డి ఓ గది కంప్యూ టర్ గది , సెక్రేటరీల గది కొద్దిగా ఉన్నాయి. మిగతావి వరండా అంతావర్షం నీళ్లు పడుతున్నాయి, ఈ జి ఎస్ , మండలపరిషత్ సిబ్బంది, పంచాయతీ సెక్రేటరులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షంకురిస్తె ఇబ్బందులు తప్పడం లేదు, వర్షాలు కురవక పోతే ఇబ్బందులు ఉండవు అంటున్నారు. ఎన్నో ఎండ్లుగా ఎంపిడి ఓ కార్యాలయ భవనం ఈవిధంగానే ఉంది. పట్టించుకునె నాధుడె లేకుండా పోయింది ..కలెక్టర్ సారూ,,,,జెర కనిక రించరూ,,!! !!!!!!!!!కలెక్టర్ సారూ,,, జెర కనికరించరూ తాడ్వాయి ఎంపిడి ఓ భవనం ఉరుస్తుంది సారు అని మండల పరిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు కార్యాలయానికి పనులకోసం వస్తె భవనం పరిస్థితిని చూశారు. మీరైన పట్టించుకోని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవనం పై కప్పు శిథిలావస్థకు వచ్చింది పైకప్పు పెచ్చకలు తడిసి ఊడికింద పడుతున్నాయి. ప్రజలకోసం అధికారులు, సిబ్బంది పనిచేసే భవనం పై కప్పు శిథిలావస్థకు చేరింది కూలేవిధంగా ఉందని తెలిపారు.

# జస్టిస్ గవాయిపై దాడిహేయమైన చర్య

### తీవ్రంగా ఖండించిన రిటైర్డ్ పిపి భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట.దేవదానం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి ఘటనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోట.దేవదానం తీవ్రంగా ఖండించారు. జస్టిస్ గవాయిపై క్షణికావేశంలో జరిగిన దాడి కాదని, పథకం ప్రకారం కుట్రపూరితంగా చేసిన దాడి అని కోట.దేవదానం పేర్కొన్నారు. సుప్రీంకోర్టు భారత రాజ్యాంగానికి కస్టోడియన్ అని, దాని ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే రాజ్యాంగంపై దాడి చేసినట్టే అని ఆయన పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ స్వతంత్రత ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని, దానిపై దాడి చేయడం భారత ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు దేశ ప్రతిష్టను దెబ్బతీస్తాయని కోట దేవదానం ఆవేదన వ్యక్తం చేశారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోట.దేవదానం డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం మన అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను ప్రసాదించిందని, ఆ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు.





BHADRACHALAM BAR ASSOCIATION

2025 - 2026

President: KOTA DEVADANAM

General Secretary: PUSALA SRINIVASA CHARY

CIRCULAR

# గణేష్ ఎంబీబీఎస్ చదువు బాధ్యత కేటీఆర్ ది

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

**అక్టోబర్ 6, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 4వ డివిజన్ పెద్దమ్మగడ్డకు చెందిన తల్లిదండ్రుల లేని ప్రతిభావంతుడైన పేద విద్యార్థిఆర్ముళ్ల గణేష్ ఎంబీబీఎస్ సీటు సాధించగా... ఆర్థిక సాయం కోసం మాజీ మంత్రివర్యులు కేటీఆర్‌ను ట్విట్టర్ ద్వారా కోరగా కేటీఆర్ గారు స్పందించారు. ఈ నేపథ్యంలో బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం రోజున గణేష్ అనే విద్యార్థికి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారు ఇచ్చిన హామీ మేరకు 1 లక్ష 50 వేల రూపాయలను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ ఉద్యమనేత, తెలంగాణ తొలిముఖ్యమంత్రి




కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉద్యమ సమయంలో ప్రజల కష్టాలకు చలించే 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ సాధించడం జరిగింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్నదాతలు, నేతన్నలు, సబ్బండ వర్గాల్లో అనేక ఆత్మహత్యలు జరగగా... ఆ ఆత్మహత్యలను 10 ఏండ్ల పాలనలో అరికట్టిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం అందేందుకు 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో కృషి చేయడం జరిగిందని అన్నారు. సాయం అవసరమైన వేలాది మందికి తోడుగా నిలిచిన మనసున్న నేత కేటీఆర్ ది అని అని తెలిపారు. ఆర్ముళ్ల గణేష్ ఎంబీబీఎస్ చదువేందుకు అయ్యే పూర్తి ఖర్చును కేటీఆర్ , బీఆర్ఎస్ పార్టీ తరపున అందించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. తక్షణ సాయంగా ఈ విద్యా సంవత్సరానికి అవసరమయ్యే 1 లక్ష 50 వేల రూపాయలను కేటీఆర్ పంపగా... ఈరోజు పార్టీ కార్యాలయంలో నేరుగా గణేష్, గణేష్ మామ దేవదాసు గారి సమక్షంలో అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎంబీబీఎస్ చదివేందుకు అయ్యే పూర్తి ఖర్చు బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ గారు ఇస్తారని వివరించారు. కాగా గణేష్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఎంబీబీఎస్ సీటు సాధించిన ప్రతిమ రిలీఫ్ మెడికల్ కాలేజీకి ప్రత్యేకంగా వెళ్లి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేశామని అన్నారు. గణేష్ కోసం ఆర్థిక సాయం కావాలని ట్విట్టర్ ద్వారా కోరిన బొలెపాక రాజేష్ అనే జర్నలిస్ట్, గణేష్ మామ దేవదాసు కి, పాస్టర్ స్వామి దాసు కి, గణేష్ పరిస్థితిని కేటీఆర్ కి తెలిసేలా చేసిన దామెర అక్షయ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# హనుమకొండలో వృద్ధుల డే కేర్ సెంటర్

### జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు

**అక్టోబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** హనుమకొండ లోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో వృద్ధులకు అందించుతున్న సేవలు గత సంవత్సర కాలంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కల్పించిన ఫిజియోథెరపీ సెంటర్లో వయోవృద్ధులకు ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు పూర్తిస్థాయిలో అందించుచున్నారు. ఈ సేవలను రోజువారిగా 20 మంది వినియోగించుకుంటున్నారు. వృద్ధులు తమ మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, నడుము నొప్పులు కల వయవృద్ధులు, పురుషులు, మహిళలు కూడా ఈ వయవృద్ధుల డేకర్ సెంటర్లో ఆరోగ్యాలను మెరుగుపరుచుంటున్నారు. ఈ విధమైన సేవలు గత సంవత్సర కాలముగా నడపబడుతున్నది. ఈ వృద్ధుల డేకర్ సెంటర్ గౌరవ గత జిల్లా కలెక్టర్ ఇచ్చిన అవకాశమును సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం వారు ఈ వృద్ధుల డేకర్ సెంటర్కు ప్రధాన బాధ్యత తీసుకుంటూ నిర్వహణ బాధ్యతను సేవా సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా



సంక్షేమ శాఖ అధికారిని వారి పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నది. ఇందులో ప్రధానంగా ఫిజియోథెరపీ సేవలు, మరియు గ్రంథాలయ సేవలు, క్రీడలకు గాను ప్రధానంగా వృద్ధులకు ఈ డే కేర్ సెంటరు ఒక విశ్రాంతి కేంద్రంగా ఆరోగ్య కేంద్రముగా ఉపయోగపడుతున్నది. హనుమకొండ జిల్లా పరిధిలో గల ఈ వృద్ధుల డే కే సెంటర్ వృద్ధులకు ఒక విశ్రాంతి కేంద్రంగా, ఆహ్లాదకరమైన సేవలు అందించే కేంద్రంగా, ఆరోగ్య కేంద్రంగా ఉపయోగపడుతున్నందుకు సీనియర్ సీజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం వారు ఇందులో వైద్య సేవలు నిర్వహిస్తున్న డాక్టర్ ఉష కి, మరియు బన్ను ఆరోగ్యద సేవ సొసైటీ కార్యకర్త కే. వాణి కి సమర్థవంతంగా వచ్చిన వయోవృద్ధులకు సేవలు అందిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాము అని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి తేరాల యుగంధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ హనుమకొండ జడ్పీ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సేవలందిస్తున్నది, మరియు ఇటీవలనే లీగల్ సెల్ అథారిటీ హనుమకొండ వారు మాకు కల్పించిన అదనపు సేవలలో లీగల్ అండ్ క్లినిక్ ఏర్పాటు చేయబడి ఉచిత న్యాయ సేవకేంద్రముగా అన్ని వర్గాల ప్రజలకు ప్రతి బుధవారము, మరియు శనివారము న్యాయ సేవ లు అందిస్తున్నది అందుకు అన్ని వర్గాల ప్రజలు ఈ ఉచిత న్యాయ సేవా కేంద్ర సలహాలను స్వీకరించి తద్వారా తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించుకొనుటకు కేంద్రంగా ఉపయోగపడుతున్నది అని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం సంస్థ హనుమకొండ జిల్లా కార్యదర్శి తేరాల యుగంధర్, మరియు సంయుక్త కార్యదర్శి మార్గ రవీందర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కేంద్రమును సందర్శిస్తూ ఇక్కడ జరుగు కార్యక్రమాలను వృద్ధులందరికీ అందేందుకు కృషి చేయుచున్నారు.

# సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థి కి ఆర్థిక సహాయం అందజేత

**అక్టోబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** జిల్లాకు చెందిన సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థి అరుముళ్ల గణేష్ కి చేయూత కార్యక్రమం (14000/) పద్నాలుగు వేల రూపాయల చెక్కును అందజేసినట్లు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు ,జూపాక రత్న ప్రణయ్, ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ తెలిపారు. పెద్దమ్మ గడ్డ, హనుమకొండ జిల్లాకు చెందిన గణేష్ చిన్న తనంలోనే తల్లి తండ్రులు చనిపోవడంతో తాతయ్య సహకారంతో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో 6వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు



చదువుకున్నాడు. ఇటీవలే ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాల్లో ఆరేపల్లి వరంగల్ లోని ప్రిమ్స్ (ప్రతిమ రిలీఫ్ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) లో ఎం.బి.బి.యస్ సీట్ సాధించాడు. మొదటి సంవత్సరం ట్యూషన్ ఫీజు కొరకు దాదాపు 1.50.000/ రూపాయలు (అక్షరాల లక్షన్నర రూపాయలు) చెల్లించవలసి ఉండగా ఆర్థిక స్తోమత లేనందున విషయాన్ని సంస్థ కు తెలియజేయడంతో సభ్యుల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించినట్లు సంస్థ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కుమ్మరి బాబురాజ్ కోశాధికారి దూలం సందీప్ సభ్యులు యాకోబ్. దేవదాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు..




# డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ లో పీడీఎస్‌యూ రాష్ట్ర 23వ మహాసభలు

**అక్టోబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పిడిఎస్యు జాతీయ నాయకులు పి.మహేష్,రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి. శ్రీకాంత్, పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ ఉద్యమాల పురిటి గడ్డన ఉస్మానియా యూనివర్సిటీ లో 1970వ దశకంలో భగత్ సింగ్, చేగువేరా వీరోచిత పోరాటాల స్ఫూర్తితో, నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల ఒరవడిని కొనసాగిస్తూ పురుడు పోసుకున్న ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం శాస్త్రీయ విద్యా సాధన,సమసమాజ స్థాపనే లక్ష్యంగా, సమాజంలో ఉన్న అన్ని అసమానతలకు వ్యతిరేకంగా, అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య కోసం పోరాడుతుంది. ఈ లక్ష్యసాధనలో రాజ్యహింసకు కామ్రేడ్ జార్జిరెడ్డి, జే సి ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి ఎందరో విద్యార్థి యువకిశోరాలు ఈ వ్యవస్థ మార్పుతమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారి వెదజల్లిన విప్లవ విత్తనాలై మొలకెత్తిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం నేడు తిరుగులేని శక్తిగా దేశవ్యాప్తంగా నిలిచింది. విద్యార్థుల గొంతుకై విద్యారంగ సమస్యలపై రాజీలేని ఉద్యమాలను నిర్వహిస్తూ,సమాజంలో ఉన్న రుగ్మతల,వివక్షతలకు వ్యతిరేకంగా విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రగతిశీల పోరాటాలను నిర్వహిస్తున్నాం. 50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పి డి ఎస్ యు 23వ మహాసభలను వరంగల్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 10,11,12 తేదీలలో నిర్వహించాలని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. అంతర్జాతీయంగా జాతీయంగా నేడు సామ్రాజవాదం, పెట్టుబడిదారీ విధానం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు యుద్ధ ఉన్మాదంతో పాలస్తీన దేశంపై వైమానిక దాడులు చేస్తూ ఆ దేశ ప్రజల హనానికి పాల్పడుతుంది. ప్రపంచానికే పెద్దన్న అని విర్రవీగిన అమెరికా ఆర్థిక సంక్షోభంతో టారిఫ్ ల పేరుతో ప్రపంచ దేశాలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. అమెరికా తన ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి వివిధ దేశాల మధ్య యుద్ధాలని రెచ్చగొడుతుంది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మొన్నటివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంపు తో అంట కాగి హౌడి మోడీ అని ఆదేశ ఎన్నికల్లో ప్రచారం చేసి ట్రంపు ను గెలిపించాలని కోరిన బిజెపి పార్టీ నేడు అదే ట్రంప్ దేశంపై సుంకాలను విధించిన మాట్లాడే పరిస్థితి లేదు. దేశంలో నరేంద్ర మోడీ నూతన జాతీయ విద్యా విధానం 2020 తో ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుంది. బిజెపి అనుసరిస్తున్న యుద్ధం ఉన్మాద, కార్పొరేట్ విధానాల వల్ల దేశంలో రోజురోజుకు అన్ని రంగాల్లో అసమానతలు పెరిగిపోతున్నాయి. బిజెపి విధానాలను వ్యతిరేకించిన సంస్థలపై, వ్యక్తులపై ఉద్యమకారులపై, జర్నలిస్టులపై ఫాసిస్టు చర్యలతో అణిచివేస్తుంది. నేడు అంతర్జాతీయ జాతీయ పరిస్థితులు పాలకవర్గాల సంక్షోభాన్ని, వారి విధానాల వైఫల్యాన్ని సూచిస్తుంది. దేశంలో విద్య ,ఉపాధి, వైద్య అవకాశాలు పేదవారికి మరింత దూరం అవుతున్నాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగకు అనేక హామీలు ఇచ్చిందని నేడు వాటిని అమలు చేయడంలో తీవ్రంగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో 22 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ విద్యా రంగం ధ్వంసం అయిందని దానిని బాగు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళికలు లేవనా న్నరు. అంతర్జా తీయంగా జాతీయంగా స్థానిక రాజకీయ ఆర్థిక సంస్కృ తిక పరిస్థితులు ఉద్యమాల ఆవశ్యకతను తెలియజేస్తున్నాయని ఈ ప్రత్యేక మైన సందర్భ ంలో డిసెంబర్ 10 11 12 వ తేదీల్లో విప్లవాల గడ్డ వరంగల్ లో పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభలను జరుపుతున్నామని ఈ మహా సభల్లో విద్యార్థి ఉద్యమాన్ని మరింత పదునెక్కించడం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సభలను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నామని తెలిపారు. పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారావు రాజేశ్వర్, శ్రీకాంత్, సహాయ కార్య దర్శి మస్తాన్, రాష్ట్ర కోశాధికారి కూతాటి రాణా ప్రతాప్, పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం అజయ్, ప్రకాష్ రాజ్, పాల్గొన్నారు.

# ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణను అన్నిశాఖల్లో వర్తింపచేయాలి

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :**




మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న మన జాతి ఆశయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విద్యా, ఉద్యోగ రంగాల్లోని అన్ని డిపార్ట్మెంట్లో వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ మ్యాథమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమావేశాన్ని ఎంఈఎఫ్‌యూనివర్సిటీ అధ్యక్షులు అసోసియేట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఏ వర్గాల అంశాలు పెండింగ్లో ఉన్నాయో, ఏ సమస్యలు పరిష్కారం కాలేదో, ఆ వాయిస్ లేని వర్గాల పక్షాన నిలబడి బలమైన పోరాటాలు నడిపి ఎమ్మార్పీఎస్ విజయాలు సాధించిందని, 30ఏండ్లుగా అనేక అవాంతరాలు, అడ్డంకులు, కుట్రలు, కుతంత్రాలు ఎన్ని జరిగిన జాతి ఆశయం అయిన ఎస్సీ వర్గీకరణను సాధించుకున్నాం, ఆ విజయానికి సంబంధించిన ఫలాలు, ఎక్కడెక్కడ, ఏ ఏ విభాగాల్లో రావట్లేదో చెక్ చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందనీ అన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగాలు, ప్రమోషన్లు, వివిధ డిపార్ట్మెంట్ల అడ్మిషన్ల విషయంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రోస్టర్ విధానం పాటించకుండా చేస్తున్న అన్యాయాన్ని సరిదిద్ది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రకారమే అన్ని ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మనోహర్, బొడ్డు దయాకర్ మాదిగ, డాక్టర్ రాజ్‌కుమార్, తాండూరి శాస్త్రి, డా.పుల్ల శ్రీనివాస్, దానయ్య, డా.సంకినేని వెంకట్, మాదిగ డా.సుజాత, దిలీప్ డా.మామిడి లింగయ్య , డా.సిహెచ్.రాజ్ కుమార్, కుమ్మరి రాజయ్య, మంద రాజు మాదిగ, మంద శ్యామ్ మాదిగ బొక్క మొగిలి మాదిగ బొచ్చు తిరుపతి కుమ్మరి శ్రీనాథ్ మాదిగ, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## పెండింగ్ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**29 వ డివిజన్ లో పెండింగ్ పనుల పరిశీలన**

**వరంగల్ బ్యూరో, 06 అక్టోబర్, ప్రభాత వార్త**



29 వ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లో సోమవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పెండింగ్ లో ఉన్న పైప్ లైన్ పనులు సి సి కెమెరా ల ఏర్పాటు కొత్త కరెంట్ స్థంభాల ఏర్పాటు శానిటేషన్ తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ డివిజన్ లో ఆగిపోయిన పైపు లైన్ పనులను వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయాలని డివిజన్ లోని ప్రధాన జంక్షన్ ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్ లు ఏర్పాటు చేసి వాటికి సి సి కెమెరా లను అమర్చాలని డివిజన్ లలో ఉన్న పాత విద్యుత్ స్థంభాల స్థానం లో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని రామన్న పేట గాంధీ బొమ్మ వద్ద సి సి కెమెరా ల ఏర్పాటు తో పాటు సుందరీకరణ పనులు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. డి ఈ శ్రీకాంత్ వార్డు ఆఫీసర్ సాయి కుమాం పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగానికి పుస్తకాల బహుకరణ

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :**




హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగానికి విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ రామన్న తన సేకరణలోని విలువైన రసాయన శాస్త్ర పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతికి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంలో ప్రొఫెసర్ రామన్న శ్రద్ధ, శాస్త్రవేత్తల పట్ల గౌరవం, విద్యార్థుల శాస్త్రీయ అభివృద్ధి కోసం చేసిన ఈ బహుకరణ ప్రశంసనీయమని పుస్తకాలు రసాయన శాస్త్ర విద్యార్థులకు పరిశోధకులకు అవగాహన పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థి ఆర్ముల గణేష్‌కు ఎమ్మెల్యే నాయిని నుంచి ఆర్థిక భరోసా

**అక్టోబర్ 6, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్ :**

ఎంబీబీఎస్ సీటు సాధించిన 4వ డివిజన్ పెద్దమ్మగడ్డకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతిభావంత విద్యార్థి ఆర్ముల గణేష్‌కు గౌరవ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆర్థికంగా అండగా నిలిచారు. తనతోపాటు స్వచ్ఛంద సంస్థల వారు, విద్యావంతులు గణేష్ కు తోడు రావడం పట్ల ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్జనలో ఆర్థికభారం అడ్డుకావద్దని గణేష్‌ను అన్ని విధాల ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.



## అధ్యాపక కుటుంబానికి ఆర్థికసాయం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 6 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ తిరుపతి అధ్యాపకుడు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ ఘటనపట్ల విభాగం అంతటా విషాదం నెలకొంది. మరణించిన అధ్యాపకుని కుటుంబానికి సాయం చేయాలనే ఉద్దేశంతో విభాగంలోని సహా అధ్యాపకులు కలిసి మొత్తం రూ.60,500 సేకరించి, దివంగత అధ్యాపకుని కుమార్తె భవిష్యత్ విద్యకోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో జమచేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ త్రికోవెల బిక్షపతి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ రాము, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ విమల, డాక్టర్ వింధ్య రాణి, డాక్టర్ లక్ష్మారెడ్డి డాక్టర్ చంద్రమౌళి, స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రధానం

**-మొదటి బహుమతి 3తులాల వెండి కైవసం చేసుకున్న పెంటి నరేష్**

**-ద్వితీయ బహుమతి 2తులాల వెండి కైవసం చేసుకున్న పిట్టల బాలమల్లు**

**మహదేవపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో విజయదశమి సందర్భంగా కాళేశ్వరం గ్రామానికి చెందిన మదీనా చికెన్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ సమద్ వారి కుమారుడు సమీర్ గత 40 రోజుల నుండి కేజీ చికెన్ ఆపై కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రా ఏర్పాటు చేయడం జరిగింది. 40 రోజుల నుండి చికెన్ కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రా చికెన్ సెంటర్ నిర్వాహకులు సోమవారం డ్రా పద్ధతిలో నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. లక్కీ డ్రా లో మొదటి బహుమతి దక్కించుకున్న గ్రామానికి చెందిన పెంటి నరేష్‌కు మూడు తులాల వెండి, ద్వితీయ బహుమతి పొందిన పిట్టల బాల మల్లుకు రెండు తులాల వెండి అందజేశారు. వారిని మదీనా చికెన్ సెంటర్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రణధీర్

**భీమదేవరపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ రెడ్డి సం సంఘం అధ్యక్షునిగా పెంటపూర్తి రణధీర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రోజున గౌరవ అధ్యక్షులు అలిగిరెడ్డి వెంకట రాజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా పెంటపర్చులందు రెడ్డి ఉపాధ్యక్షులుగా నరాల తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా పెయింట్ నరేందర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా పల్లె ప్రమోద్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షున్నికార్యవర్గ సభ్యులను పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**భీమదేవరపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు ఎస్సై రాజు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నుండి కొప్పూర్ గ్రామం లో తాళ్లపల్లి మహేష్అక్రమంగా ఇసుక తరలిస్తున్న పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు.



# ధాన్యం కొనుగోలుకై ఏర్పాట్లు పూర్తి

**- రిజిస్టర్ల నిర్వహణ పక్కాగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

గత రెండు సీజన్‌లలో రికార్డుస్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగిందని ఈసారి కూడా పక్కాప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి ఆర్డీఓ, సివిల్ సప్లై, డీఆర్డీఓ, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, జిల్లా, మండల, గ్రామస్థాయి వ్యవసాయశాఖ అధికారులు, ఆర్డీఓ, గన్ని గోదాం ఇంచార్జిలు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్‌లతో సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సంవత్సరంకి సంబందించి జిల్లాలో 2,13,978 ఎకరాల్లో వరిపంట సాగు అయ్యిందని, 5,43,057 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా, 2,05,057 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి వస్తుందని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. సన్నరకం కి మద్దతుధర 2,389రూపాయలు కాగా, బోనస్‌గా క్వింటల్‌కి రూ.500లు చెల్లించడం జరుగుతుందని, అలాగే దొడ్డురకం కి 2,369ల మద్దతు ధర ఉందన్నారు.దొడ్డురకం ధాన్యం కొనుగోలుకోసం ఐకేపీ 116, పీఏసీఎస్ 82 కేంద్రాలను, అలాగే సన్నరకం ధాన్యం కొనుగోలు కై 69ఐకేపీ, 42 పీఏసీఎస్ సెంటర్‌లను ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నమన్నారు.ప్రతీకేంద్రంలో కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్‌లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తేమ శాతం చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.ఏ రోజుకారోజు కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేసి రైతుల ఖాతాలో త్వరగా నగదు జమఅయ్యేల పర్యవేక్షణ జరగాలన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా నిర్వాహకులు తగుజాగ్రత్త లు తీసుకోవాలన్నారు.



## సమాచార హక్కుచట్టంపై విస్తృత అవగాహన అవసరం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండలకేంద్రాల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కుచట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12వ తేదీ వరకు అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సమాచార హక్కుచట్టం అమలుకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం మొదలగు అంశాల మీద అవగాహనను పెంచడానికి, ప్రజలకు ఈ చట్టం ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ వారోత్సవాలు ఎంతగానో దోహద పడతాయన్నారు.



## బీజేపీలో వికసించిన ఆశావహులు

**- జడ్పీటీసీకి ఆరుగురు..**

**- 13ఎంపీటీసీ స్థానాలకు 38మంది ఆశావహులు**

*బచ్చన్నపేట, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ తోపాటు బిఆర్ఎస్ పార్టీకి గట్టిగా పోటీ ఇవ్వాలని స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని ఉన్నట్లు బచ్చన్నపేట జడ్పిటిసి జనరల్ అభ్యర్థి స్థానానికి ఆరుగురుపైగా ఆశావాహులు ఉండగా 13 ఎంపీటీసీ అభ్యర్థుల స్థానాలకు 38మంది ఆశావాహులు దరఖాస్తులు పెట్టుకున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామాలలో ప్రచారంతోపాటు గెలుపు దిశగా అడుగులు వేసినట్లు స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ అభ్యర్థులు పలు స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమాతో ఉన్నట్లు చర్చించుకున్నారు.



## భారతీయ జనతాపార్టీలో చేరికలు

*తరిగొప్పుల, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

బిజెపి మండలఅధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలపరిధిలోని బొత్తలపర్రె గ్రామం నుండి యువకులు



భారతీయ జనతాపార్టీలో సోమవారం చేరారు. ఈ చేరికలను ఉద్దేశించి మండలఅధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీకి ఉన్న దేశభక్తి, చేస్తున్న అభివృద్ధి, రక్షణకై సాహసోపేత నిర్ణయాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువతపార్టీలో చేరారన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ముడవత్ రాజ్‌కుమార్, మాలోత్‌రాజు, ముడవత్ వెంకన్న, ముడికే వీరస్వామి, భూక్యరాజు, బిచ్చు, రామ స్వామి, ముండావర్ వీరన్న, రాజన్న, కుమార్, మోర్య సంపత్ ఉన్నారు. కార్యక్రమంలో బొత్తల పర్రె బూత్ అధ్యక్షులు నునుగోప్పుల మహేష్ యాదవ్, నాయకులు రాంనరసింహారెడ్డి, కొన్నె రాజు ు పాల్గొన్నారు.

## రాంరెడ్డిని పరామర్శించిన కొమ్మూరి

*జనగామ టౌన్, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

మండలంలోని శామీర్‌పేట గ్రామంలో ఇటీవల మాజీ పాక్స్ చైర్మన్ చాడగొండ రాంరెడ్డి సతీమణి అన్నమ్మ మరణించగా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం రాంరెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, మండలపార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు, పట్టణఅధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక మహేందర్, గ్రామ అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్ర ఉత్తమ ఇన్నోవేషన్ టీచర్ అవార్డు గ్రహీత గణేష్

*రఘునాథపల్లి, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలం వెల్ది ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఆంగ్లాధ్యాపకునిగా పనిచేస్తున్న కందగట్ల గణేష్ జటాదర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ, హైదరాబాద్ స్టేట్ ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును



సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ప్రధానం చేశారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులతో కలిసి గణేష్ ని సన్మానించి అభినందించారు. ఆదర్శపాఠశాల అధ్యాపకునికి ఈ అవార్డు రావడం మాకెంతో గర్వకారణం అని, ఇతర ఉపాధ్యాయులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని ప్రిన్సిపల్ అన్నారు. అనంతరం అవార్డు గ్రహీత గణేష్ మాట్లాడుతూ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గద్దం జయశ్రీ, ఉపాధ్యాయులు మల్లం శ్రీధర్, రుద్రమదేవి, వినీల, సౌజన్యప్రియ, రాజు, పార్వతి, సహానాసుల్తానా, విజయ, మోహన్‌రావు, శశికుమారి, మాలతి, లలిత, వసంతమాధురి, రామకృష్ణస్వామి, రేణుక, వాసుదేవ్, రాజయ్య, బాలరాజు, సిఆర్‌పి కనుకయ్య పాల్గొన్నారు.

## కారులో ఆశావహుల రేస్ సందడి

**- జడ్పీటీసీకి 18మంది ఆశావహులు**

**- 13ఎంపీటీసీ స్థానాలకు 76మంది**

**- 26సర్పంచ్ స్థానాలకు 120మంది**

*బచ్చన్నపేట, అక్టోబరు 6 (ప్రభాతవార్త) :*

కేంద్రంలో అధికారం ఉన్నా బిజెపి పార్టీ, రాష్ట్రంలోఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆశావాహుల కన్న ప్రతిపక్షంలో బిఆర్ఎస్ పార్టీలో అశావాహులు కారురేసులో ఉన్నట్లు భారి సంఖ్యలో ఆయా స్థానాలలో అప్లికేషన్ రావడంపట్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా పోటి చేసేవారు జోష్ మీదున్నట్లు కనిపిస్తుంది. బచ్చన్నపేట మండలానికి జడ్పిటిసి రిజర్వేషన్ జనరల్ కావడంతో జెడ్పిటిసి అభ్యర్థి స్థానానికి 18మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. అలాగే ఎంపీటీసీలు 13స్థానాల అభ్యర్థులకు వివిధ గ్రామాల నుండి 76మంది అప్లికేషన్లు పెట్టుకున్నారు. 26గ్రామపంచాయతీ సర్పంచుల అభ్యర్థుల స్థానాలకు ఆయాగ్రామాల నుండి 120మందికి పైగా అప్లికేషన్ పెట్టుకోవడంతో బిఆర్ఎస్ పార్టీలో ఆసవాహులు అధికంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కొన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌స్థానాలు ఎంపీటీసీస్థానాలు ఆయాఅభ్యర్థులకు సరిపడే విధంగా రిజర్వేషన్ రావడంతో పోటాపోటీగా 10నుండి 20మంది అభ్యర్థులు అధికంగా అప్లికేషన్ పెట్టుకున్నట్లు సమాచారం.



# అంగరంగ వైభవంగా రేణుకఎల్లమ్మ తల్లికి బోనాలు

**నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

పట్టణంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా సోమవారం మూడవరోజు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట లో ఘనంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి సురామాంబ, రేణుక ఎల్లమ్మ వనం మైసమ్మ, దేవతల ఉత్సవాలు నర్సంపేట పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. కంఠమహేశ్వర స్వామి రేణుక ఎల్లమ్మ లకు బోనాలతో నర్సంపేట పట్టణంలోని గౌడ కులస్తులందరు ప్రతి ఇంటి నుంచి బోనాలతో తరలివచ్చారు. గౌడ కుటుంబాలు పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం



బోనాలను చేసి ఎల్లమ్మతల్లికి సమర్పించారు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదగొని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమోళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలి వెంకటనారాయణ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, కార్యదర్శి మాచర్ల అయిలు మల్లు, ఉడుగుల శ్రీనివాస్ గౌడ్, గౌడ్ మాజీ అధ్యక్షులు వరుసగా ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, పుల్లూరి చిన్న రవి గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ సభ్యులు బూర వేణు గౌడ్, గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమోళి గౌడ్, తాళ్ళ పెళ్ళి చంద్రమోళి గౌడ్, డా. పుల్లూరు శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, వద్దకొండ పవిత్రన్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్, బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళలకు బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం

**నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

తెలంగాణలో ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.55వేలు బాకీ పడ్డదని మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ అన్నారు. మండంలోని లక్నెపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ సమావేశం గ్రామ అధ్యక్షుడు పాత్కల కొమ్మాలు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో ప్రతి మహిళకు నెలకు రూ 2500/ ఇస్తానని తప్పుడు హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిందని అధికారం లోకి వచ్చిన తరువాత మహిళలకు నెలకు రూ 2500/ ఇవ్వకుండా మహిళలను మొసం చేస్తుందని విమర్శించారు. కాబట్టి ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలల్లో ఓడించి తీళీళీ అభ్యర్థులను గెలిపించాలని మండల ఎన్నికల



కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డి కోరారు. కాంగ్రెసు పార్టీ ప్రజలకు బాకి పడ్డ హామీలను బాకి కార్డు ద్వార ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారి రవి, మోటురీ రవి, బండారి రమేష్, గొడిశాల రాంబాబు, పరచికపు సంతోష్, పిండి నరేందర్, పరచికపు శ్యాం, గన్నా రాజేష్ రెడ్డి, మిడిమలపు అనిల్, కల్లెం సమ్మయ్య, బారపాక భాస్కర్, మర్థ నర్సయ్య, మార్థ సంతోష్, మొగుళోజు శ్రీను, బరపాక మొగిలి, గొట్టపర్తి శివ, దార దిలీప్, ఉల్లెరావు రాజేందర్, ఈ. పోషలు, పస్తం సారయ్య, గజ్జె అనిల్ యాదవ్, గొడిషాల శ్రీను, గజ్జె కుమార్, గొడిశాల జగన్, గొడిశాల అశోక్, ఉప్పుల రాజి రెడ్డి, ఎం డి ఫిరోజ్, ఉల్లేరావు గురులింగం, మార్థ అశోక్, నమిండ్ల సాంబయ్య, గడ్డం సత్తి బాబు, గడ్డం రాజ శేఖర్, పాలడుగుల వినోద్, మర్థ రవి, కూనవ్ కుమార్, నెలకుడిటి సుబ్బయ్య, గజ్జె రంజిత్, శెనిగరం సురేష్, ఈ సాంబయ్య, ఏ రాజేందర్, ఏ లింగం, ఏ మహేష్, ఏ శ్రీధర్, ఎన్ కిషన్, నానబోయిన శివ, మిడిమాలపు దామోదర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

## -పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్

**నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

420హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం తప్పక చెబుతారని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డిలు అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్ఢ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుందన్నారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసినా కాంగ్రెస్ పార్టీ రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదన్నారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు



మహిళలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డు పేరు మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల పాలనలో ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. రైతులను ,మహిళలన, యువకులను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, గందే చంద్రమోళి, పెండెం వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు బీరం నాగిరెడ్డి, పుల్లూరి స్వామి, సంపంగి సాలయ్య, తోటకూరి సదానందం, కడారి కుమారస్వామి, మచ్చిక నరసయ్య గౌడ్, గాంధీ, రమేష్ పున్నం రమేష్, చాప్పర్తి బిక్షపతి, పద్మనాభ రెడ్డి, రాంప్రసాద్, బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, నల్ల రవీందర్, పాల్గొన్నారు.




# వన్యప్రాణుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**నర్సంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**



వన్యప్రాణుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎఫ్ఆర్ఓ రవికుమార్, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ అన్నారు. సోమవారం వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ నర్సంపేట రేంజ్, లీడ్ ఫౌండేషన్ సంయుక్తంగా పాకాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరై ఎఫ్ఆర్వో మాట్లాడుతూ వన్యప్రాణుల మనుగడ పర్యావరణ సమతుల్యత మీదనే ఆధారపడి ఉందని, జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని, జీవ వైవిధ్యానికి ఆలవాలమైనటువంటి అడవులను, వన్యప్రాణులను సంరక్షి ంచుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత పర్యావరణానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. లీడ్ పౌండేషన్ వ్యవస్థాపకులు రవికుమార్, శోభారాణి మాట్లాడుతూ కొందరు వ్యక్తుల స్వార్థం వల్ల అన్ని జీవరాశులకు ప్రమాదం ఏర్పడిందని, ప్రజలలో పర్యావరణ స్పృహను కల్పించడం కోసం మరింతగా కృషి చేయాల్సి ఉందని అన్నారు. మానవ కార్యకలాపాలు ఏ జీవికి అపకారం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ నైతికత కలిగి ఉండాలని, ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని కోరారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్థాయిలో స్పందన లభించిందని తెలిపారు. చిత్రలేఖనం పోటీలో యువన్, ఈశ్వర్ నాయక్, సాయి వైష్ణవి, నిత్య నూతన, శ్రీనిత మరియు తేజస్వి వ్యాసర వచన పోటీలో హబీబున్నీసా, స్నితిక, అంజలి, శృతి మేఘన, శివ సాయి తదితరులు విజేతలుగా నిలిచారు. వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ధర్మ, అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు రవీందర్, మహేష్, రాజు, రవి, వంశీ, రాధ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

**దుగ్గొండి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించే విధంగా సిబ్బంది చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కోమల, కత్తి సరస్వతి, రజిత, విజయలక్ష్మి, ప్రభావతి, బుజ్జమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని మోసాలే

**బిఆర్ఎస్ దోకా కార్డు**
**విడుదల చేసిన ఎంఎల్ఏ**
**దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటు**
**భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర**
**సత్యనారాయణరావు**



భూపాలపల్లి, అక్టోబర్06, ప్రభాతవార్త

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని మోసాలే అని, అటువంటి పార్టీ తమ పార్టీపై దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ దోకా కార్డును విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. బీసీ రిజర్వేషన్‌లను 34 శాతం నుండి 23 శాతంకు కుదించి బీసీలకు దోకా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని, వరి వేస్తే ఉరి అని రైతులను బయబ్రాంతులకు గురి చేసి తన ఫామ్ హౌజ్‌లో మాత్రం వరి పండించారని ఆరోపించారు. 317 జీవోను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకొని 20వ తారీఖు వరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని, మిగులు బడ్జెట్‌తో ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంను 7 లక్షల కోట్ల అప్పుల కుప్పలుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందే అన్నారు. రైతుబంధు పేరుతో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లను, పంక్షన్ హాల్, ప్రవేట్ కాలేజీలకు ప్రజా సొమ్మును పంచిపెట్టారని ఆరోపించారు. అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులను గుర్తించకుండా మోసం చేశారని, పదేళ్ల కాలంలో సర్పంచ్‌లతో అభివృద్ధి పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా ఎగ్గొట్టి ఆత్మహత్యలకు కారణమైందన్నారు. మహిళలకు పావలా వడ్డీకి 10 లక్షల రుణం ఇస్తామని ఇవ్వకుండా దాటవేసారని, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేశారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగులకు 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి హామీని నెరవేర్చలేదన్నారు. పది సంవత్సరాల కాలంలో ఒక డీఎస్సీ కూడా వేయకుండా నిరుద్యోగులను ముంచారని, పదేళ్ల కాలంలో ఒక రేషన్‌కార్డు ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టారని, డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఎంఎల్ఏ ఆరోపించారు. పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, నాయకులు అప్పం కిషన్, క్యాతరాజు సాంబమూర్తి, దాంనేని రవీందర్, అంబాల శ్రీనివాస్, పెరుమాండ్ల తిరుపతి, కుర్మిళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎన్నికల హామీలను అమలు చేయటంలో కాంగ్రెస్ విఫలం

**పట్టణంలో బాకీ కార్డుల పంపిణీ**
**మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**

భూపాలపల్లి, అక్టోబర్06, ప్రభాతవార్త



గత ఎన్నికల సమయంలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలం అయిందని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లి, మండలంలోని కొంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ ఇప్పటి వరకు ప్రజలకు బాకీ పడిన అంశాలను ఆ పార్టీ నాయకులను నిలదీయాలని కోరుతూ మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆద్వర్యంలో బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎన్నికల హామీలను అమలు చేయటం కోరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావటం కోసం ఇంటింటి కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు రూ. 2500 ఇవ్వటం లేదని, దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర మహిళలకు బతుకమ్మ చీరలను రెండు సంవత్సరాలుగా అందజేయటం లేదన్నారు. రైతులు యూరియా బస్తాల కోసం పడిగాపులు పడుతున్నారని, ఏ వర్గంను ప్రశ్నించినా మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రయోజనం రాలేదని చెబుతున్నారని అన్నారు. 60 మాసాల కాలంలో 22 మాసాల కాలం గడచినా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయనందున వచ్చే ఎంపిటీసీ, జడ్పీటీసీ, నగర పంచాయతి ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, నాయకులు మండల విద్యాసాగర్‌రెడ్డి, కళ్లెపు రఘుపతిరావు, మండల రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్, నాయకులు సెగ్గెం సిద్దూ, బిబిచారి, రాజునాయక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి**

చిట్యాల, అక్టోబర్ 6 ప్రభాతవార్త :



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగురవేయాలని, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశీధర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిశీదర్ రెడ్డి లు హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జన్ ధన్ , ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని అన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడుతున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలను అత్యధిక సంఖ్యలో కైవసం చేసుకోవాలని, ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడి లా కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గలీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రె శశి, జిల్లా కార్యదర్శి సుధ గాని శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, రావుల రాకేష్, జిల్లా మండల నాయకులు, బూత్ కమిటీల, అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

చిట్యాల, అక్టోబర్ 6 ప్రభాతవార్త:

మండల కేంద్ర శివారు వెంకట్రావు పల్లి ( సి) గ్రామానికి చెందిన చిలుక రాకేష్ తన వివో మొబైల్ ని పోగొట్టుకున్నాడు. గత ఆరు నెలల క్రితం పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. కానిస్టేబుల్ లాల్ సింగ్ సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా మొబైల్ ని కనుగొని వరంగల్ నుండి తెప్పించారు. ఈ మేరకు సోమవారం ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. కోరుకుంటున్నా మొబైల్ ని తిరిగి ఇప్పించిన ఎస్ఐ శ్రావణ్ కుమార్ కి బాధితులు రాకేష్ కృతజ్ఞతలు తెలిపాడు.

## నూతన బస్టాండ్ ను వెంటనే ప్రారంభించాలి

**ఏబీవీపీ హాస్టల్స్ కన్వీనర్ రాజ్ కుమార్**

చిట్యాల, అక్టోబర్ 6 ప్రభాతవార్త:



విద్యార్థుల, ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బస్టాండ్ ను వెంటనే ప్రారంభించాలని ఏబీవీపీ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఏబీవీపీ నాయకులతో కలిసి బస్టాండ్ ను సందర్శించారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ గత ఆరేళ్ల క్రితం నిర్మించిన బస్టాండ్ పాలకుల నిర్లక్ష్యంతో ప్రారంభానికి నోచుకోలేదని విమర్శించారు. నిర్మించిన బస్టాండ్ వద్దకు బస్సులు వెళ్లడం లేదని, అంబేద్కర్ సెంటర్ నుండి బస్ సర్వీసులు వెళ్లడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. ఎలాంటి టాయిలెట్స్, మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయపాలన లేని బస్సు సర్వీసుల అమూల్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన బస్టాండ్ వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించి బస్టాండ్ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో కలిసి దీపావళి పండగ సందర్భంగా తామే ప్రారంభిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నగర కార్యదర్శి ముష్కే అజయ్, నాయకులు శేషి వర్ధన్, సాయి చరణ్,కార్తీక్ , తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ కృష్ణ

చిట్యాల, అక్టోబర్ 6 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన జంగా శ్రీధర్ తండ్రి జంగా భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఈ మేరకు సోమవారం భద్రయ్య దశదినకర్మ జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు, మాజీ ఎంపీటీసీ అనిల్,యూత్ నాయకుడు అల్లం రాజు ఉన్నారు.

## మృత కుటుంబానికి చెక్ పంపిణీ

భూపాలపల్లి, అక్టోబర్06, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికురాలు జక్కం దుర్గారాణి మరణించవగా ఇన్సురెన్స్ ద్వారా వచ్చిన కోటి పది లక్షల రూపాయలను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా భూపాలపల్లి శాఖ మృతురాలు కూతురుకు అందజేశారు. భూపాలపల్లి ఏరియాలోని ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న జక్కం దుర్గారాణి బైక్‌పై ప్రయాణిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు క్రిందపడి మరణించటం జరిగింది. మృతురాలు కూతురు అభినవ ఇన్సురెన్స్ క్లైయిమ్ కోసం అన్ని డ్యాకుమెంట్లు ఎస్‌బిఐ శాఖకు అందజేశారు. దీంతో ఇన్సురెన్స్ క్లెయిమ్ మొత్తంను సోమవారం బ్యాంకు డిప్యూటి జనరల్ మేనేజర్ గణేశ్యాం సోలంకి, రీజినల్ మేనేజర్ నాగవెంకట సుబ్బారావు సమక్షంలో చెక్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీజీఎం గణేశ్యాం సోలంకి మాట్లాడుతూ ఎస్‌బిఐ బ్యాంకు ఎటువంటి అదనపు రుసుము లేకుండా సింగరేణి కార్మికులందరికి కోటి రూపాయల ప్రమాద భీమా ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను సింగరేణి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి కార్మికులు తమ బ్యాంకు అకౌంట్‌లను ఎస్‌బిఐలో తీసుకోవాలని సూచించారు. ఎస్‌బిఐ భూపాలపల్లి బ్రాంచీ మేనేజర్ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**-ఎమ్మెల్యే మురళినాయక్ జన్మదినం సందర్భంగా**

**-రక్తదానం, మహా అన్నదాన కార్యక్రమాలు**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య



మురళినాయక్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాడిపెల్లి చరణ్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాడిపెల్లి చరణ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి ఇతరుల ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలన్నారు. రక్తదాన శిబిరంలో 51యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని నెహ్రూసెంటర్, మథర్‌థెరిస్సా విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు:** ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని సోమవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో పెద్దఎత్తున అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజల్లో మెలుగుతూ వారి సమస్యల పరిష్కారం దిశగా ఎనలేని కృషి చేశారన్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందేలా ఆహర్నిశలు కృషిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడమే కాకుండా పలు సేవా కార్య క్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భూక్య దన్‌సింగ్, శంతన్ రామరాజు, గుగులోతు వెంకట్ నాయక్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, చెలమల నారాయణ, పద్మం ప్రవీణ్, ఎం.డి ముస్తాఫా, ఖలీల్, సురేష్, సాయితేజ, లక్ష్మినారాయణ, రమేష్, నాజర్, లకావత్ పద్మ, లక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అంతరాష్ట్ర మహిళా దొంగల అరెస్ట్

**-సిఐ గట్ల మహేందర్‌రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్6,ప్రభాతవార్త:** మహబూబాబాద్ పట్టణంలో అంతరాష్ట్ర మహిళా దొంగలను అరెస్ట్ చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం



పట్టణ పరిధిలోని జ్యువెలరీ షాప్‌లో బంగారం కొనడానికి వెళ్లి షాప్‌లో ఉన్న బంగారు చెవి కమ్మలను దొంగలించిన ముగ్గురు అంతరాష్ట్ర దొంగలైన ఖమ్మం జిల్లా మధిర శివారు రాయపట్నంకు చెందిన బొజ్జగాని నాగేంద్రమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేర్లపాడు మండలం గోకరాజుపల్లికి చెందిన బాలసాని నాగమణి, మేచర్ల రేణుకలు దొంగతనానికి పాల్పడ దంతో వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరు గతంలో భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, మధిర, నకిరేకల్, మహాంకాళి పి.ఎస్ పరిధిలో పలు దొంగత నాలకు పాల్పడినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

## బీసీలకు అన్యాయం చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**చిన్నగూడూరు, అక్టోబర్6,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో బీసీలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని డోర్నకల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థాగత స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లో అన్యాయం చేసి వారి చెవిలో పువ్వు పెట్టారని ఎద్దేవా చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న మాట ఎటుపోయిందని ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూరియా కోసం తిప్పలు పడ్డ రైతులే మనను గెలిపిస్తారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## తిరు కళ్యాణంలో వెంకటేశ్వరస్వామి

**గార్ల, అక్టోబర్6,ప్రభాతవార్త:**



తిరుమల తిరుపతి నుండి స్వయాన వేట మార్గాన వచ్చి గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపాన స్వయంభుగా వాసికెక్కిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాలను మేళ తాళాల నడుమ బయలుదేరారు. ఆనవాయితీగా ప్రతి యేట నిర్వహిస్తున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వేద వాద్య ఘోష నడుమ పాఖాల యేటి నుండి తెచ్చిన పుష్కర కలశ తీర్థంతో స్వామివారికి అభిషేకం చేసి పట్టు వస్త్రాలు సమర్పించి పెళ్లి కుమారునిగా తయారుచేశారు. మండల పురవీధుల గుండా స్వామివారి శోభాయాత్ర నిర్వహించగా ఇంటింటి నుండి భక్తులు స్వామివారికి పాలకాయలు సమర్పించి హారతులు అందించారు. ఎస్సై షేక్ రియాజ్‌పాషా బందోబస్తు నడుమ భూదేవి, గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు మర్రిగూడెంకు చేరుకున్నాయి. నేడు అంగరంగ వైభవంగా కళ్యాణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో అచ్యుతాచార్యులు, గోవిందాచార్యులు, సందీప్, రఘుస్వామి, రామస్వామి, నచికేతన్ స్వామి, భక్తులు రమేష్‌బాబు, కుటుంబరావు, రాములునాయక్, నరేందర్, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌నాయక్, బన్సిలాల్, శ్రీనివాస్, కవిత, లక్ష్మి, రమ, సరోజ, ఉషా, మాణిక్యమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచి విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, మండల ప్రాథమిక పాఠశాల, కంబాలపల్లి జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలల్లోని కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, లైబ్రరీ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాఠ్యాంశాలను పూర్తిచేయాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా పాఠ్యాంశాలను బోధించాలన్నారు. క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి వారి మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం శానిటేషన్ చేయాలన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలుపుకు కృషిచేయాలి

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్**

**బయ్యారం, అక్టోబర్6,ప్రభాతవార్త:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పిలుపుని చ్చారు. సోమవారం మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ అధ్యక్షతన మండలంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. బయ్యారం మండలంలో 12ఎంపిటిసి స్థానాలు, 1 జెడ్పిటిసి స్థానం బిఆర్‌ఎస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్క లీడర్, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అదేవిధంగా 29 గ్రామపంచాయతీల్లో అన్ని సర్పంచ్ స్థానాలు గెలువాలని దిశా నిర్దేశం చేశారు. గంగుల సత్యనారాయణ, మురళీకృష్ణ, ఆంగోతు బిందు, శ్రీను, ఐలయ్య, లక్ష్మణ్‌నాయక్, జగన్, వెంకన్న, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించాలి

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**గార్ల, అక్టోబర్6,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలకు క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ధనియాకుల రామారావు అధ్యక్షతన మండలంలో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మఇళ్లు, రేషన్‌కార్డుల పంపిణీ, సన్నబియ్యం, ఉచిత విద్యుత్,



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర పథకాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. యూరియా విషయంలో తప్పుదోవ పట్టించాలని ప్రతిపక్ష పార్టీలు చూస్తున్నాయని యూరియా సరఫరా అనేది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని రైతులకు తెలిసేలా చైతన్యం కల్పించాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలోని 5ఎంపిపిలు, 5జెడ్పిటిసిలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కార్యకర్తల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా మన పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ కలసి కట్టుగా పనిచేయాలన్నారు. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గుండా వెంకటరెడ్డి, నాగేశ్వర్‌రావు, కృష్ణగౌడ్, రాముగౌడ్, వెంకట్‌లాల్, ధూన్సీ లక్ష్మి, యాకుబ్‌పాషా, రాజీవ్‌నాయుడు, కళావతి, సైదయ్య, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో జెడ్పిటిసి ఎంపీపీ కైవసం చేసుకుంటాం

### హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

*నర్సింహులపేట అక్టోబర్ 6 ప్రభాత వార్త*

డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్ స్థానాలలో టిఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని డోర్నకల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికలలో అధికారంలోకి రావడం కోసం అంతులేని హామీలు ఇచ్చి అధికారులకు వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాలన్నారు ప్రభుత్వం అధికారకు వచ్చిన అనంతరం పెన్షన్ల పెంపు మహిళలకు 2500 కళ్యాణ లక్షి ్మ పెంపు ఆటో కార్మికులకు నెలవారి భృతి చదువుకునే విద్యార్థులకు బ్యాటరీ వెహికిల్లు



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ విధంగా ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు ఇదే కాకుండా కనీసం రైతులకు కావలసిన యూరియాను కూడా సరైన ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో యూరియా అందించడంలో కూడా ప్రభుత్వం విఫలం కూడాచెందిందని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్లి ప్రచార నిర్వహించి గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి కృషి చేయాలని రాబోయే అన్ని స్థానాలలో టిఆర్ఎస్ పార్టీ గెలుపుని ఎవరు ఆపలేరని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబం సుధీర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి బండి రమేష్ దేవేందర్ నాయక్ నరసింహారెడ్డి రవికుమార్ సురేష్ వెంకన్న జగదీశ్వర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయోమయంలో ఆశావహులు

## బీసీ రిజర్వేషన్లు పెంపుపై అభ్యర్థులు ఎదురుచూపు

### రిజర్వేషన్ సందిగ్ధంలో ఖర్చు పెట్టడానికి వెనకంజు

*నరసింహుల పేట అక్టోబర్6 ప్రభాత వార్త*

ప్రభుత్వం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూలు ప్రకటించడంతోపాటు మండలంలోని 22 గ్రామపంచాయతీలు సర్పంచుల ఎంపిటిసిల జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్ ప్రకటించడంతో మండలంలోని కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఆయా గ్రామాల అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు అధిష్టానం ఆయా పార్టీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించుకుంటున్నారు అయితే మండలంలో రిజర్వేషన్లు భాగంగా ఎంపీపీ జడ్పిటిసి ఎస్టి రిజర్వేషన్ కావడంతో పాటు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం కట్టుబడి ఉండడంతో పాటు బీసీ రిజర్వేషన్లపై గడువు డేట్ దగ్గర పడడంతో నిలబడే అభ్యర్థులు రిజర్వేషన్ ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నారు ఆశావాహుల్లో అయోమయం కొందరికి ఉత్సాహం మరికొందరికి ఇబ్బందిగా మారడంతో ఎన్నికల వ్యవధి దగ్గర పడుతున్నప్పటికీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ప్రచారంలోకి వెళ్లకపోవడంతో పాటు ఖర్చు పెట్టడానికి కూడా వెనకంజు వేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ మండలంలో ఇప్పటివరకు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో బలమైన అభ్యర్థులు నిలబెట్టేందుకు కింది స్థాయి నుండి అభ్యర్థుల కోసం ఆయా గ్రామాలలో బలమైన అభ్యర్థులను దించే అందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం...

### డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్

*తొర్రూరు అక్టోబర్ 06 ప్రభాత వా*

త్తొర్రూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం గోశాల అధ్యక్షులు లయన్ దారం కుమారస్వామి పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార వితరణ,పర్యావరణపై అవగాహన కల్పించి జ్యూట్ బ్యాగుల పంపిణీ, మొక్కలను నాటి,వివిధ వ్యాధులపై అవగాహన కల్పించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అండగా నిలిచి వారికి అందిస్తున్న సేవలను మరువలేరన్నారు.ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, పిఆర్సి తమ్మెర విశ్వేశ్వరరావు,క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు చిదురాల శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందన దేవి, డాక్టర్ మిరాజ్, డాక్టర్ ప్రియాంక, లయన్ సిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంబిబిఎస్ సీట్ సాదించిన లోకేష్ కు ఆర్థిక సహాయం అందజేత.

*తొర్రూరు అక్టోబర్ 06 ప్రభాత వా*

ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో MBBS మంచిర్యాల మెడికల్ కాలేజీలో సీట్ సాధించిన మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు యాకయ్య కుమారుడు ధర్మారపు లోకేష్ నీరుపేద కుటుంబం కావడంతో సోమవారం మహా అది సేవ సమితి (లీతిళీళీ) సంస్థ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ విజయకుమార్ అండగా నిలిచి 20 వేలు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించడమే కాకుండా పేద మధ్యతరగతి కుటుంబాలలో మాదిగ విద్య కుసుమాలకు వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేకపోవడం తండ్రి యాకయ్య డయాలసీస్ పేషెంట్ తల్లి మైబూబా వ్యవసాయ కులీ కావడంతో తన ఉన్నతవిద్యకు ఆటంకం కలుగుతుందని భావించి స్థానిక మాస్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకొని ఆర్థిక సాయం అందించామని తెలిపారు సంస్థ నీరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకై ఆసక్తి ఉండి, ఫీజులు పెండింగులు, సర్టిఫికెట్లు తీసుకోలేని వారికి సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాయిశెట్టి యాక్నేదర్, యూనివర్సిటీ పీజీ కాలేజీ అధ్యాపకులు డా. ధర్మారపు నాగయ్య, మహేందర్, వెంకయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు . సాయం కోరేవారు ఈ నెంబర్లలో సంప్రదించాలన్నారు... 9010730380, 9959697682



# తొర్రూరు వార్త

# సర్పంచ్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

*నరసింహుల పేట అక్టోబర్6 ప్రభాత వార్త*

స్థానిక సంస్థ ఎన్నికల్లో నర్సింహులపేట మండలం కౌసల్యా దేవి పల్లి గ్రామ సర్పంచ్ బీసీ రిజర్వేషన్ రావడంతో సర్పంచ్ ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ సోమవారం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.



# డబ్బుల సంచులను చూసి టికేట్లు ఇవ్వొద్దు : బిఅర్ఎస్

### ఉద్యమకారులను గుర్తించండి,ప్రాధాన్యత ఇవ్వండి

### ఉద్యమంలో టిఅర్ఎస్ జెండా పట్టి,ఉద్యమంలో పాల్గొన్నాం

### పార్టీలో కష్టపడ్డాం,ఆర్దికంగా నష్టపోయాం

### టికేట్ మాకివ్వండని అడుగుతున్నాం

*నెల్లికుదురు,అక్టోబర్ 6, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమంలో టిఅర్ఎస్ జెండాపట్టి ఉద్యమనేత కేసిఅర్ సారద్యంలో పిలుపునిస్తే ఉలికిపడ్డాం,తెలంగాణ సాధించుకునే వరకు కేసిఅర్ నాయకత్వంలో నడిచాం,ఇప్పుడు నడ్డుస్తున్నాం.ప్రస్తుతం తెలంగాణలో జరుగబొతున్న స్దానిక సంస్ధల ఎన్నికల్లో బాగంగా మండల జడ్పిటీసి స్దానం బిసి జనరల్ కావడంతో మాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాం,డబ్బుల సంచులను చూసి టికేట్లు ఇవ్వొద్దని,ఉద్యమకారులను గుర్తించండి, ప్రాధాన్యత ఇవ్వండని స్దానిక నాయకత్వాన్ని కోరడంతోపాటు జిల్లా,రాష్ట్ర నాయకత్వాలకు తమ అభ్యర్ధిత్వాన్ని తెలుపుతామని,న్యాయం జరుగకుంటే ఊరుకునేది లేదని ఉద్యమ నాయకులు,మాజీ టిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు ఆకుల జగ్గయ్య,ప్రస్తుత మండల వర్కింగ్ అద్యక్షులు యాసం రమేష్ డిమాండ్ చేస్తున్నారు. మండల కేంద్రంలో బిఅర్ఎస్పార్టీలో జడ్పిటీసి టికేట్ కేటాయింపులో తమకు అవకాశం ఇవ్వకుండా డబ్బుల సంచులను చూసి టికేట్లు ఇచ్చె సరిస్దితికి పార్టీపెద్దలు పావులు కదుపుతున్నారని,అది ఇష్టంలేకనే సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పత్రికల ద్వార తమ మనోభావాలను తెలుపుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....నేడు రాష్ట్రంలో బిఅర్ఎస్పార్టీకి ప్రజలు మద్దతు పలుకుతున్నారని,ప్రజల మద్దతుతో స్దానిక సంస్దలో గెలుపే ధ్యేయంగా ముందుకెళ్ళాల్సిన సమయంలో డబ్బులను సంచులను చూసి మండలానికి పరిచయం లేని వ్యక్తులను,తమకు నచ్చిన వ్యక్తులను ఎన్నుకుని ఒంటెద్దు పోకడలు పోతున్నారని,సూటిగా పార్టీకోసం పనిచేసిన మేము,మా పరిస్దితి ఏమిటని ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే శంకర్నాయక్ గత 10 ఏండ్లుగా ఆకుల జగ్గయ్య ఈ సీటు నీది,అ సీటు నీది దగ్గరి వచ్చిందని అని నలుగురిలో అనుడమే తప్పా ఏనాడు నా గురించి పట్టించుకోలేదని ఆరోపించారు.ఇప్పటికైన మండలంలో బిఅర్ఎస్ పార్టీ బలంగా ఉన్నందున గతంలో శంకర్నాయక్ గెలుపులో బారీ మేజారిటీ ఇచ్చింది నెల్లికుదురు మండలమే అని గుర్తుకు చేస్తున్నామన్నారు.ప్రస్తుతం పార్టీలో అందరి అభిప్రాయాలు తీసుకుని మాకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేనియెడల మాకు జరిగే నష్టాన్ని రాష్ట్ర అధిష్టానం వరకు తీసుకెళ్ళామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీరగాని మల్లేష్గౌడ్,బత్తిని అజయ్,మల్లేష్లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# అధికార పార్టీలో ఆశావహుల జోరు

### టికెట్ల కోసం పోటాపోటీ ధరఖాస్తులు

### సర్పంచ్‌లకు 165...ఎంపిటిసిలకు 96

### ఈ తంతుకు దూరంగా బ్లాక్ కాంగ్రెస్ టీం

*గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అధికార కాంగ్రెస్‌పార్టీ నుండి మండలంలో ఆశావహుల సందడి ప్రారంభమైంది. ఎంపిటిసి, జెడ్పీటీసి, సర్పంచ్‌ల స్థానాలకు పార్టీ నుండి గ్రీన్ సిగ్నల్ కొరకు పోటీ పడి ధరఖాస్తులు చేసుకున్నారు. అధిష్టానం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసి, ఎంపిటిసి స్థానాలకు, సర్పంచ్ స్థానాలకు పోటీ చేయాలని ఆశిస్తున్న వారు ధరఖాస్తులు అందజేయాలని కోరిన నేపథ్యంలో ఈనెల 5న ఈ ప్రక్రియకు తెరలేపారు. ఈమేరకు గూడూరులో కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీకి ఆశావహులు ధరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని 17 ఎంపిటిసి స్థానాలకు గాను 96 మంది పార్టీ టికెట్లు ఆశిస్తూ ధరఖాస్తులు చేసుకున్నారు. అందులో జనరల్ స్థానంగా ఉన్న మట్రిమిట్ట ఎంపిటిసి స్థానానికి అత్యధికంగా 11 మంది తమ ధరఖాస్తులు అందజేయగా జనరల్ మహిళకు రిజర్వ్ చేసిన గుండెంగ ఎంపిటిసి స్థానానికి 9 ధరఖాస్తులు, బిసి జనరల్‌కు కేటాయించిన పొనుగోడు ఎంపిటిసి స్థానానికి 8 ధరఖాస్తులు అందినట్లు తెలిసింది. ఎస్టీ జనరల్‌కు కేటాయించిన చిన్నఎల్లాపురం ఎంపిటిసి స్థానానికి అత్యధికంగా 10 మంది ఆశావహులు ధరఖాస్తులు చేసుకున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియలో గూడూరు ఎంపిపి స్థానం జనరల్ అభ్యర్థులకు కేటాయించిన క్రమంలో అధికార పార్టీకి చెందిన ఆశావహులు జనరల్ ఎంపిటిసి స్థానాలపై ధృష్టి సారించినట్లు తెలుస్తున్నది. ఇక జెడ్పీటీసి స్థానం బిసి జనరల్‌కు కేటాయించగా అధికారపార్టీ నుండి ధరఖాస్తుల సేకరణ ప్రక్రియలో ఐదుగురు తమ ధరఖాస్తులు మండల కమిటీకి అందజేయగా మరి కొందరు జిల్లా పార్టీకి అందజేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. జెడ్పీటిసి స్థానానికి పార్టీ టికెట్ కోసం ధరఖాస్తు చేసినవారిలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బుడిగె సతీష్‌గౌడ్, గూడూరు శివారు వడ్డెరగూడెంకు చెందిన ఓర్సు భాగ్యలక్ష్మి, వాయిలుబందం గ్రామానికి చెందిన మాదాసు రమేష్, చంద్రుగూడెంకు చెందిన మారెల్లి శోభన్‌బాబు ఉన్నట్లు తెలిసింది. ఇక మండలంలో మొత్తం 41 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో 18 ఏజెన్సీ గ్రామాలతో పాటు మొత్తం 31 గ్రామపంచాయతీలను ఎస్టీలకు, 5 పంచాయతీలు బిసిలకు, 5 పంచాయతీలు జనరల్ క్యాటగిరికి కేటాయించారు. మొత్తంగా సర్పంచ్‌లుగా బరిలో నిలిచేందుకు పార్టీ గ్రీన్‌సిగ్నల్ కోసం 165 మంది కాంగ్రెస్‌పార్టీ ఆశావహులు తమ ధరఖాస్తులను మండల కమిటీకి అందజేసారు. ఇందులో అత్యధికంగా బ్రాహ్మణపల్లి సర్పంచ్ పదవికి 10 మంది, ఏపూరు సర్పంచ్ పదవికి 9 మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు తెలిసింది. ఎస్టీ మహిళకు కేటాయించిన గూడూరు పంచాయతి, ఎస్టీ జనరల్‌కు కేటాయించిన మచ్చర్ల పంచాయతికి ఒక్కొక్కరి నుండే ధరఖాస్తులు అందినట్లు తెలిసింది. అయితే కాంగ్రెస్‌పార్టీలోని బ్లాక్ కాంగ్రెస్ టీం ఈ తంతుకు దూరంగా ఉండడం గమనార్హం! ఆ వర్గానికి సంబంధించిన వారెవరూ కూడా ఆశావహులుగా మండల కమిటీకి తమ ధరఖాస్తులు అందజేయలేదని తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుండి పార్టీలో తలెత్తిన వర్గపోరు ఇప్పటికీ అదే విధంగా కొనసాగుతున్న క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూడా దీనిపై పార్టీ పెద్దలు ధృష్టి సారించని పరిస్థితి ఉండడంతో అభ్యర్థుల ఎంపిక విషయం ఏ విధంగా ఉండబోతుందోనన్న దానిపై మండలంలో ఉత్కంఠ నెలకొని ఉంది. ఆ వర్గం నుండి కూడా జెడ్పీటీసి, ఎంపిటిసి, సర్పంచ్‌ల స్థానాలకు ఆశావహులు ఎన్నికల బరిలో నిలిచే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితి ఇలా ఉంటే బిఆర్ఎస్‌పార్టీ తమ అభ్యర్థుల ఎంపిక దిశగా సోమవారం తెరలేపినట్లు తెలిసింది. ఈమేరకు పార్టీ కార్యాలయంలో భేటీ అయిన ఆ పార్టీ నాయకులు తొలుత గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని రెండు ఎంపిటిసి స్థానాలకు రంగంలోకి దింపే అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిసింది.






## గంగారం భారాసా జడ్పిటిసి బరిలో బాలాజీ నాయక్

*గంగారం అక్టోబర్ 06 ప్రభాతవా*

గంగారం మండలం జంగలపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలకృష్ణ 2010 నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోశించారు, తెలంగాణ రాష్ట్రంలో 2019 జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రంలో తొలి ఏకగ్రీవ సర్పంచ్ గా మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం జంగాలపల్లి గ్రామంలో ఎన్నికయ్యారు, 5 సంవత్సరాలు నిస్వారధంగా ప్రజలకు సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారు, సర్పంచ్ పదవి కాలం అయిపోయిన అప్పటికి ,భారాసా మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని పార్టీ కార్యకర్తలకు అండ దండగా ఉంటూ భారాసా సైనికునిగా నాయకత్వంతో ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజల కష్టసుఖల్లో వలువంచుకుంటున్నాడు, పార్టీ అధికారంలో లేకున్నా, ప్రలోభాలకు, పదవులకు లోనవకుండా ఒక్కటే జెండా – ఒక్కటే ఏజెండా, అదే భరాసా పార్టీ జెండా అనే నిబద్ధతతో నేటి వరకు కట్టుబడి ఉన్నాడుయువకుడిగా



సౌమ్యుడిగా పోరాటం చేసే ఓపిక కలిగిన వాడిగా రాజకీయ చరిత్ర కలిగిన అనుభవజ్ఞుడిగా గంగారం మండలంలో తిరుగులేని అభ్యర్థిగా ఆదరణ పొంది ఉన్నాడుపై అధిష్టానం,మండల నాయకులు ఆవకాశం ఇస్తే గంగారం మండల జడ్పిటిసి గా పార్టీ అధిష్టానం, గంగారం ప్రజలు కలిసి నాకు అవకాశం ఇస్తారని, ఆ అవకాశాన్ని సేవలో విజయం సాధించి తిరిగి ప్రజలకు అర్పిస్తానని అన్నారు

## ఆదివాసీలను రాజకీయంగ ఎదగనియకుండ చేస్తున్న ప్రభుత్వం :

### ఆదివాసి ప్రజా సంఘాలు

*కొత్తగూడ అక్టోబర్ 06 ప్రభాత వార్త :*

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రకటించిన స్థానిక ఎలక్షన్ల రిజర్వేషన్ లో 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసులను రాజకీయంగ ఎదగకుండా ఉండాలానే దురుద్దేశం తో రాజ్యాంగ నిబంధనకు విరుదంగా జడ్పీటీసీ ఎంపీటీసీ లకు జనరల్ రిజర్వేషన్ కుట్రలో భాగమే అని, షెడ్యూల్ ప్రాంతంలో రాజకీయంగా ఉన్న అన్ని స్థానాలను ఆదివాసీలకె కేటాయించలని ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సమావేశం అయిన ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ భూభాగానికి అక్కడ స్థిర నివాసులైన ఆదివాసులకు ప్రత్యేక మైన చట్టాలు హక్కులను పొందుపరచడం జరిగిందన్నారు. గిరిజనేతరులతో ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు,వనరులు, జీవన విధానం ప్రమాదకరంగా ఉంటుందని వలసలు నిషేధించాలని ఆదివాసుల భూములను కాపాడాలని అక్కడున్న ఆదివాసులను కాపాడాలని 1/59,1/70, ఎల్ టీ ఆర్ భూ బదలాయింపు నిషేధ చట్టం వడ్డీ వ్యాపార నిషేధ చట్టం 1960, పేసా1996, అటవీ హక్కుల గుర్తింపు చట్టం2006 లాంటి చట్టాలను భారత ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పరిపాలన విధానం పూర్తిగా ఆదివాసులతోనే జరగాలని వారికి పూర్తి హక్కులు ఉన్నాయని పేసా 1996 చట్టం చెపుతుంటే ఈ ప్రభుత్వాలు ఏజెన్సీ చట్టాలను గౌరవించకుండా పరిగణంలోకి తీసుకోకుండా రాజకీయ రిజర్వేషన్ తీయడాన్ని ఆదివాసులు తీవ్రంగా మండిపడుతున్నారు. మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం జనాభాలో 90 శాతం ఆదివాసులు ఉన్నారు . భారత రాజ్యాంగం గుర్తించిన ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలు 100!! అమలులో ఉన్నవి. అయినప్పటికీ కొత్తగూడెం మండల జనాభా 24.050 అందులో ఆదివాసులు జనాభా 13.485 ఉన్నారు. బీ సీ ల జనాభా 7.510 ఉంది.ఆదివాసులకు కాదని జనరల్ రూల్ ఆఫ్ ల రిజర్వేషన్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతానికి బ్రతుకుతెరువు కోసం వలస వచ్చినటువంటి బీసీలకు రిజర్వేషన్లు కట్టబెట్టడాన్ని ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఆదివాసి ప్రజాప్రతినిధులు రాజకీయ క్రీడలో భాగం కాకూడదని తెలంగాణ రాష్టం లో ఉన్న ఆదివాసీ మంత్రి, ఎంపీ, ఎం ఎల్ ఏ లు తమ ప్రాంతలను కాపాడాలని, భారత రాజ్యాన్నగ గుర్తించిన 5 వ షెడ్యూల్ చట్టాలను హక్కులను పరిణలోకీ తీసుకొని కొత్తగూడ జడ్పిటిసి స్థానం స్థిర నివాసులైన ఆదివాసులకు ఎస్టీల కే కేటాయించాలని రాజ్యాంగబద్ధంగా నిర్మితమైన ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు.జనరల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం జడ్పిటిసి స్థానం గిరిజనేతరులకు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.దీనివల్ల షెడ్యూల్ ప్రాంత చట్టాలు ఉల్లంఘన జరుగుతుంది.గిరిజనులు తీవ్రంగా నష్టపోతారు కావున స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో దనసరి రాజేష్, మోకాళ్ళ సుదీర్, పూనేం సందీప్ దొర , ఆగబోయిన ప్రశాంత్ ఈసం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## జాడి వెంకటేశ్వర్లుకి జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలి

### మంత్రి సీతక్కకు వినతి పత్రం అందించిన నేతకాని.

### రాష్ట్ర.అధ్యక్షులు జాడి నరసన్న

*గంగారం అక్టోబర్ 06 ప్రభాతవార్త*

ములుగు నియోజకవర్గం గంగారం మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ ను నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని మంత్రి సీతక్కని నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి నరసన్న వారి ప్రతినిధులు సీతక్కను సోమవారం మర్యాదపూర్వకంగా కలసి గంగారం మండలంలో నేతకాని జనాభా అధికంగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం గంగారం లో జనరల్ రావడంతో తమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కు జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని సీతక్కకు వినతిపత్రం అందజేశారు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జనగం లక్ష్మణ్, రాజం నరసయ్య, గోగు సునీల్, గాంధర్ల కృష్ణ . రత్నం గోనే రామచంద్రరావు.తదితరులు పాల్గొన్నారు



# టిక్కెట్ ఎవరికిచ్చినా సహకరించాల్సిందే..!

**- సీల్డ్ కవర్‌లో స్థానిక అభ్యర్థులు..!!**

**- అభ్యర్థుల ఖరారులో కాంగ్రెస్ నూతన ఒరవడి**

**- పార్టీకి ద్రోహంచేస్తే తీవ్ర పరిణామాలు**

**- ఆశావహులకు అధిష్టానం హెచ్చరిక**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా లేదా అనేసందేహాలు ఒకవైపు.... మరోవైపు ఎన్నికల షెడ్యూల్ జారీకావడంతో అభ్యర్థుల ఎంపికకు కసరత్తును ముమ్మరం చేయడంపై కాంగ్రెస్ అగ్రనేతలు దృష్టి సారించారు. అధికారంలో ఉండడం, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం.. ప్రజాపాలనను అందిస్తున్న ప్రభుత్వం కావడంతో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు ఉత్సాహం చూపిస్తున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలలో ఇద్దరు, ముగ్గురు నేతలు కాంగ్రెస్ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఇక జిల్లా పరిషత్ చైర్పర్సన్, మండలపరిషత్ చైర్పర్సన్ స్థానాలకు కూడా పోటీ తీవ్రంగా ఉంది. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఎస్సీ మహిళకు కేటాయించడంతో పోటీ రసవత్సరంగా మారే అవకాశం ఉంది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్న నేతల జాబితాలను అధిష్టానం తెప్పించుకుంటోంది. స్థానిక నేతలు అందజేసిన జాబితానుంచి కాంగ్రెస్ అధిష్టానం ఒకరిని ఎంపిక చేస్తుందని సమాచారం.

**- ఆసక్తికలిగిన అభ్యర్థుల పేర్లతో జాబితాలు..:**

ఒక్కో జెడ్పీటీసీ, ఎంపీటీసీస్థానంకు పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులపేర్లతో స్థానిక నేతలు నివేదికలను సిద్దంచేసి అక్కడి ఎమ్మెల్యేలకు అందజేస్తారు. పోటీచేసే అభ్యర్థులను ఎంపిక చేసుకునే పూర్తి స్వేచ్ఛను స్థానిక నేతలకు వదిలిపెట్టారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఎలాంటి పాత్ర పోషించడం లేదు. స్థానిక నేతలు అందజేసే అభ్యర్థుల జాబితాలను జిల్లా పార్టీ అధ్యక్షులు(డిసిసి) ద్వారా పార్టీ అధిష్టానంకు అందజేస్తారు. పార్టీ అధిష్టానం జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు పోటీచేసే అభ్యర్థులపేర్లను సీల్డ్‌కవర్లో డిసిసిల ద్వారా స్థానిక ఎమ్మెల్యేలకు అందజేస్తారు. పోటీచేసే అభ్యర్థులకు ఇవ్వాల్సిన పార్టీ బి-ఫారంలను కూడా స్థానిక ఎమ్మెల్యేలకు అందజేయనున్నారు. సీల్డ్‌కవర్లో ఉన్న అభ్యర్థుల పేర్లను స్థానిక ఎమ్మెల్యేలు ప్రకటిస్తారు. పార్టీ అధిష్టానం ఎంపిక చేసిన అభ్యర్థులకు ఇతర నేతలంతా సహకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా టిక్కెట్‌రాని నేతల నుంచి పూర్తి సహకారం లభించేలా స్థానిక ఎమ్మెల్యేలు చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానం సూచించింది. ఈసారి కొత్తగా కాంగ్రెస్‌పార్టీ సీల్డ్‌కవర్ విధానంను ఎంపిక చేసుకోవడం కాంగ్రెస్ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది.

**- సీల్డ్ కవర్లో అభ్యర్థుల పేర్లు..:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థులపేర్లను సీల్డ్ కవర్లో పంపించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. అధిష్టానం ఎంపికచేసిన అభ్యర్థులను గెలిపించాల్సి ఉంటుంది. టిక్కెట్‌ఆశించి భంగపడిన అభ్యర్థులు పార్టీ అభ్యర్థి గెలుపుకొరకు పూర్తిస్థాయిలో పనిచేయాలని ఆదేశాలు జారీచేశారు. పార్టీకి లేదా పార్టీ తరపున పోటీచేసే అభ్యర్థిని ఓడించేందుకు ప్రయత్నించే నేతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా పార్టీ అధిష్టానం నిర్ణయించింది. పార్టీకి ద్రోహంచేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు అనే హెచ్చరికలను కూడా కాంగ్రెస్ అధిష్టానం జారీ చేసింది. ముఖ్యంగా టిక్కెట్ లభించని అభ్యర్థుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్న ఆశావాహుల విషయంలో కాంగ్రెస్ పెద్దలు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## మోడల్‌కోడ్ పక్కాగా అమలయ్యేలా విధులు నిర్వర్తించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



స్థానిక సంస్థల నేపథ్యంలో జిల్లాలో మోడల్‌కోడ్ పక్కాగా అమలు అయ్యేలా అధికారులు విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబందించి పోలీస్, రెవిన్యూ, ఎంపీడీఓ మొదలగు శాఖలకు చెందిన జిల్లా, మండలస్థాయి అధికారులతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ క్రిటికల్, సెన్సిటివ్ పోలీస్‌స్టేషన్‌లను మరొకసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి రేపటిలోగా నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతీమండలంలో తహసీల్దార్, పోలీస్, ఎంపీడీఓ అధికారులు సమన్వయముగా పనిచేయాలన్నారు. మండలస్థాయిలో ఏర్పాటు చేయాల్సిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకై సరైన కార్యాలయం/ ప్రదేశాన్ని ఎంపికచేయాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీంలలో విధులు నిర్వహించే అధికారులకు ఒరియేంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ ప్రక్రియకి అవసరమైన ఏర్పాట్లను పక్కాగా చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్‌ల ద్వారాఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ ఒక్కఅధికారికి మరోసారి ఎన్నికల నిర్వహణపైన ఉన్న సందేహాలను నివృత్తి చేపించాలన్నారు. ఈ గూగుల్ మీటింగ్‌లో అదనపు కలెక్టర్‌లు, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఆర్డీవోలు, ఏసీపీలు, జడ్పీ డిప్యూటీ సీఈఓలు, డీపీవో, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఎస్‌హెచ్‌ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్ 2025-26లో ముందస్తు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సంబందిత అధికారు లకు సూచించారు. సోమవారం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌తో కలసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఐకెపి, గిరిజన కార్పోరేషన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటిలు, తదితర సంస్థల ద్వారా సుమారుగా 237కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకోసం జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వారా సేకరించి కేంద్రాలకు వచ్చే ధాన్యం పూర్తి వివరాలు కొనుగోలు, రవాణా తదితర ప్యాడి క్లీనర్స్, వెయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్ మిషన్లు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు పంపే విధంగా లారీలను, హామాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబందించి డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబందనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, డిఏఓ విజయ నిర్మల, డిఎం సివిల్ సప్లై క్రిష్ణవేణి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎల్.డియం, ఆర్డివో సాయిచరణ్, దేవ్, రమేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు, ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ..**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాల యపు సమావేశపు హాలుడల్లో స్థానిక సంస్థ లు ఎన్నిక లు నిర్వహణపై ఆర్వో లు, ఏఆర్వో లు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్ష ణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాం ౯ రూము లు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు.



ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్రు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లవీడు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

భూపాల్ పల్లి మండలం గోర్లవీడు గ్రామంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి తనిఖీ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే సోమవారం సాయంకాలం సమయంలో గ్రామంలో సిఐ కాటన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ రానున్న ఎలక్షన్ దృశ్య ఎలాంటి గొడవలు పెట్టుకోకూడదని అదేవిధంగా ఏవైనా చెదురు ముదురు ఘటనలు జరిగినట్లయితే కేసులు పెట్టడం జరుగుతుంది అని అందర్నీ హెచ్చరించడం జరిగింది ఈ ప్రోగ్రాంలో 2



గుడుంబా కేసులు పెట్టడం జరిగింది అంతేకాకుండా ఎలాంటి పత్రాలు లేని 08 బండ్లు సీజ్ చేయడం జరిగిందని ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తో పాటు కాగితాలు కూడా కలిగి ఉండాలని అది మీ సంక్షేమానికే ఉపయోగ పడుతుందని భూపాలపల్లి పట్టణ సిఐ డి నరేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు సాంబమూర్తి, సతీష్, ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం శ్రీనివాస్ స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసులు సుమారు 50 మంది పాల్గొన్నారు.